RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 14 మే 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:291

# రైతులకు గుడ్ న్యూస్..

## పంటల మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం



న్యూఢిల్లీ, మే 13, (న్యూస్ పల్స్) ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి భారీ ఊరటనిచ్చింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం పెంచింది. పెట్టుబడి ఖర్చుపై 50 శాతం అదనంగా కలిపి కొత్త ధరలను ఖరారు చేశారు. వరి క్వింటాల్‌కు రూ. 2,441 గా నిర్ణయించారు. గ్రేడ్-ఏ వరి క్వింటాల్‌కు రూ. 2,461 గా మద్దతు ధరను ఖరారు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ మద్దతు ధర కోసం కేంద్రం ఏకంగా రూ. 2.6 లక్షల కోట్లను కేటాయించడం విశేషం.వ్యవసాయంతో పాటు రవాణా, ఇంధన రంగాలకు కూడా కేంద్ర కేబినెట్ పెద్దపీట వేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇంధన భద్రత కోసం ఈ పథకానికి రూ. 37,500 కోట్లు కేటాయించారు. సర్కేజీ - ధోలేరా మధ్య సెమీ హై స్పీడ్ డబుల్ రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ. 20,065 కోట్లు మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో

## ఉబెర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణ

ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్
ముఖ్యమంత్రితో భేటీ అయిన ఉబెర్ సీఈఓ

వార్తా 2 లో





వార్తా 2 లో

## మెగా గ్రోత్ కారిడార్ పైన సీఎం సమీక్ష

## రేవంత్ రెడ్డి నికార్సైన కాంగ్రెస్ లీడర్

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**
రేవంత్ మా కాంగ్రెస్ ముఖ్యమంత్రి
మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తాం
బండి సంజయ్ కొడుకు కేసులో ఎలాంటి జాప్యం లేదు
పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ
బండి సంజయ్ కొడుకుని తప్పించే అవసరం మాకు లేదు
చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి
ఆ అమ్మాయి కి న్యాయం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం అండగా ఉంటుంది.
బండి సంజయ్ కొడుకు అప్స్కండింగ్ అయ్యాడని పోస్టర్ ఎవరు వేశారో తెలియదు..ఎవరు తీసివేశారో తెలియదు.
ప్రజలు ప్రతిపక్ష పాత్ర కేసీఆర్ కి ఇచ్చారు..కానీ ఆయన ఫామ్ హౌజ్ కి పరిమితం అయ్యారు.
మునుపెన్నడు లేని విధంగా రాష్ట్రం లో పంటలు పండాయి.. అందుకే కొంత ఆలస్యం అయ్యింది...
బీజేపీ కేంద్ర ప్రభుత్వం బెంగాల్ తరహాలో ఇక్కడ కూడా సెక్యులర్ ఓట్లు తొలగించాలని చూస్తున్నారు.
బాధితురాలికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
మోదీ మన్మోహన్ తో కలిసి రాలేదు
బీజేపీ ఎంపీలకు సోయి లేదు
మోదీ ఏదో ఇస్తాడని అనుకుంటే ఏమీ ఇవ్వలేదు
ప్రధాని వచ్చినప్పుడు తెలంగాణకు కావాల్సింది అడగరా?
తెలంగాణ ఉద్యమ కారులను మేము గౌరవిస్తున్నాము..
మేము ప్రతిపక్ష నేతను గౌరవిస్తున్నాము..ఆనాడు దళితుడు భట్టి ప్రతిపక్ష నేతగా ఉంటే కేసీఆర్ ఓర్చుకోలేక పోయారు..మా ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారు.
రాష్ట్రం లో బీజేపీ వీక్ గా ఉందన్న విషయం మోదీ కి అర్థం అయ్యింది అందుకే తెలంగాణ కు వచ్చినట్టు మాకు అర్థం అవుతుంది.
దేశంలో కమ్యూనిస్ట్ లేరని అనుకుంటే తప్పు..
ఇప్పటినే కమ్యూనిస్ట్ లు సజీవంగా ఉన్నారు..

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ

## వర్షం పడితే రైతులు పెద్ద మొత్తంలో పంట నష్టపోతారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు


వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :**రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ను టెలిఫోన్ లో ఆదేశించారు, వరి ధాన్యం కొనుగోల్లు పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సెల్ ఫోన్ లో కలెక్టర్ ప్రతీక్ జైన్,తో చర్చించారు,కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం ను వెంటనే కొనుగోలు చేయాలని మంత్రి దామోదర్ నర్సింహ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు, జిల్లా పౌరసరఫరాల అధికారులు, ఐకెపి , సహకార సంఘాలతో పాటు రవాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని,వరి ధాన్యంను శరవేగంగా కొనుగోలు చేయాలన్నారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూడకుండా చూడాలని మంత్రి కలెక్టర్ ను ఆదేశించారు, వర్షం కురిస్తే రైతులు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు, కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు,మంత్రి దామోదర్ రాజనర్సింహ.....

# బక్రీద్ పండుగ కు రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు డీజీపీ.సీవీ ఆనంద్

## .చెక్‌పోస్టులు, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా.

## బక్రీద్ పండుగ శాంతిభద్రతలపై డీజీపీ సీవీ ఆనంద్, సమీక్ష



బక్రీద్ పండుగను రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా శాంతియుతంగా, పరస్పర గౌరవ భావంతో నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, అన్నారు . సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు, విద్వేషపూరిత సందేశాలపై వెంటనే స్పందించాలి. ప్రజల భద్రత, సామరస్య పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మే 27వ తేదీన జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల నిర్వహణపై రాష్ట్ర పోలీసు శాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర డిజిపి సీవీ, ఆనంద్, స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి దృశ్య సమీక్ష సమావేశంలో ఆయన భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్.పోలీసు అధికారులతో కలిసి పాల్గొని, జిల్లాలో బక్రీద్ సందర్భంగా చేపడుతున్న భద్రతా చర్యలు, ప్రత్యేక బందోబస్తు ప్రణాళికలు, చెక్‌పోస్టుల పర్యవేక్షణ, పోలీస్ బృందాల మోహరింపు తదితర అంశాలను డీజీపీ కి వివరించారు.ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగను పూర్తిగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక బందోబస్తు, సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ పికెటింగ్, చెక్‌పోస్టుల ఏర్పాటు, రాత్రి గస్తీ, డ్రోన్ మరియు సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టాలని డీజీపీ ఆదేశించారు. సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సామాజిక సామరస్య పరిరక్షణ పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్న డీజీపీ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకుండా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు

# కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం

## శాస్త్రీయ పద్ధతిలో వేతనాల సవరణ ఉంటుంది

## ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకట్ స్వామి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యం. ప్రస్తుత జీవన వ్యయం మరియు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, శాస్త్రీయ పద్ధతిలో వేతనాల సవరణ ఉండాలని మా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.
దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ వేతన విధానాలు మరియు కేంద్ర ప్రభుత్వ నూతన లేబర్ కోడ్ ప్రభావంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాము. త్వరలోనే అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరించి, కార్మికులకు గౌరవప్రదమైన వేతనం కల్పించేలా తుది నిర్ణయం తీసుకుంటాము. కార్మికుల పక్షపాతిగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా ఇందిరమ్మ ప్రభుత్వ దృఢ సంకల్పమని వెల్లడించారు.

## లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వాలనేది నా ఆలోచన సీఎం చంద్రబాబు

వార్తా 9 లో

ప్రజాబలం

14 మే 2026 గురువారం

# మోడీ గోల్డన్ స్ట్రోక్...

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థను ఊపిరి ఆడనివ్వకుండా చేస్తోంది. పెరుగుతున్న నిర్మాణ వ్యయం, ముడిసరుకు కొరత, విదేశీ మారక నిల్వలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అత్యంత కఠినమైన నిర్ణయాల వైపు అడుగులు వేస్తోంది. మరో వైపు కేంద్రం బంగారం విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి, ప్లాటినం దిగుమతుల మీద సుంకం రెట్టింపు చేసింది. ఇప్పటిదాకా అది ఐదు శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏకంగా 10 శాతానికి పెరిగిపోయింది. ఇది మంగళవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. ఆభరణాల తయారీకి వాడే వస్తువులు.. ఇతర లోహాలు.. పారిశ్రామిక దిగుమతులకు కూడా ఇది వర్తిస్తుంది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.. ఇప్పటికే బంగారం ధర (24 క్యారెట్లు) 1,40,000 మించి ట్రేడ్ అవుతోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆ ధర మరింత పెరిగే అవకాశం ఉంది.బంగారం దిగుమతులు పెరుగుతుండడం కేంద్ర ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ధరలు పెరుగుతున్నప్పటికీ చాలామంది బంగారం మీద ఇన్వెస్ట్ చేస్తున్నారు. మార్కెట్ నిపుణులు కూడా బంగారం మీద ఇన్వెస్ట్ చేయాలని సూచనల మీద సూచనలు చేస్తున్న నేపథ్యంలో.. చాలామంది ఇతర రంగాలను పక్కనపెట్టి.. కేవలం బంగారం మీద మాత్రమే ఇన్వెస్ట్ చేస్తున్న నేపథ్యంలో.. ఇతర రంగాలలో కొనుగోళ్లు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో ఆయా రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి అంతగా సాగడం లేదు. అందువల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని తెలుస్తోంది. బంగారం కొనుగోళ్లు ఏడాదిపాటు తగ్గిపోతే మన దేశానికి సంబంధించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతాయని కేంద్రం అంచనా వేస్తోంది.కేవలం బంగారం, ఇతర ఖరీదైన లోహాలు మాత్రమే కాదు.. ఆహార పదార్థాల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. దేశంలో ఏప్రిల్ నెలకు సంబంధించి రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా నాలుగు నెలల గరిష్టానికి చేరుకుంది. నాలుగు నెలల క్రితం ఇది 3.48 శాతంగా ఉండేది. జనవరిలో 2.74 శాతంగా ఉండేది. దీనికి ప్రధాన కారణం ఆహార ధరల పెరుగుదలే. వరుసగా ఆలు.. ఉల్లి.. టమాటా ధరలు క్రాష్ అయ్యాయి. మిగతా ఉత్పత్తుల ధరలు పెరిగాయి. దీంతో నాలుగు నెలల్లో ఆహార ద్రవ్యోల్బణం గడిచిన నాలుగు నెలల్లో 2.13 శాతం నుంచి 4.2 శాతం వరకు పెరిగింది. జ్యువెలరీ, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వంటి వాటిపై ఏప్రిల్ లో ద్రవ్యోల్బణం 53.61 శాతానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నిర్మాణ పనులను రెండేళ్ల పాటు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సిఫార్సు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది.నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రల్ సెక్రటేరియట్ పునర్నిర్మాణ పనులను కూడా ప్రస్తుతానికి వాయిదా వేయనున్నారు. నిర్మల్ భవన్, ఉద్యోగ్ భవన్ వంటి భవనాల కూల్చివేత, కొత్త నిర్మాణాలను వాయిదా జాబితాలో చేర్చారు. యుద్ధం కారణంగా స్టీల్, సిమెంట్ వంటి ముడిసరుకుల సరఫరాలో అంతరాయం కలగడం, దిగుమతి ఖర్చులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.ప్రస్తుత ఆర్థిక అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కీలక విన్నపం చేశారు. విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి, స్వదేశీ వనరులపై ఆధారపడాలని కోరారు. ముఖ్యంగా ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు పాఠశాలలకు ఆన్‌లైన్ తరగతులను నిర్వహించాలని సూచించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కోవిడ్ కంటే భయంకరమైన సంక్షోభం ఇదని ప్రధాని వ్యాఖ్యానించడం తీవ్రతకు అద్దం పడుతోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదనలు, యుద్ధ ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సెన్సెక్స్ ఏకంగా ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మండుతుండటంతో భారత రూపాయి విలువ ఆల్ టైమ్ లో 95.28 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది సామాన్యులపై నిత్యావసర వస్తువుల ధరల భారం పెంచే ప్రమాదం ఉంది.మరోవైపు, ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపిస్తున్నాయి. నిర్మాణ రంగం ఆగిపోతే లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతారని, ఆన్‌లైన్ క్లాసుల వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నాయి. ఒక దేశం వద్ద ఉన్న విదేశీ మారకద్రవ్యం, బంగారం, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ వద్ద ఆదేశానికి సంబంధించిన కరెన్సీ హక్కులు, ఐఎంఎఫ్ లో సభ్యత్వం తీసుకున్నప్పుడు.. ఆ దేశం రిజర్వ్ చేసిన సొమ్ములో 25 శాతం. ఇలా ఈ నాలుగింటిని కలిపి విదేశీ మారక ద్రవ్య నిల్వలు అని పిలుస్తుంటారు.. ఇవి ఒక దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంటాయి. వీటిని అంచనా వేసి ఆ దేశం ఆర్థికంగా ఏ స్థాయిలో ఉందో అన్ని పనులు అంచనా వేస్తారు..మూడీస్, ఎస్ అండ్ పీ, ఫిచ్ వంటి సంస్థలు ఫారెక్స్ రిజర్వ్ అధికంగా ఉన్న దేశాలకు అద్భుతమైన రేటింగ్ ఇస్తాయి. ఈ రేటింగ్ గనక అధికంగా ఉంటే.. ఆదేశాలకు తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తుంటాయి. ఉదాహరణకు మనం లోన్ కోసం బ్యాంకు దగ్గరికి వెళ్తే.. మన సిబిల్ స్కోర్ చూస్తుంటారు. అది బాగుంటే బ్యాంక్ అధికారులు లోన్ వెంటనే మంజూరు చేస్తుంటారు. ఇదే విధానాన్ని దేశాలకు కూడా అప్పులు ఇచ్చే సంస్థ పాటిస్తుంటాయి.ఒక దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతున్నాయంటే.. విదేశీ పెట్టుబడిదారులు తాము పెట్టిన ఇన్వెస్ట్మెంట్ మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు లెక్క. ఒక దేశానికి సంబంధించి ఏడు నుంచి పది నెలల వరకు క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేయడానికి డబ్బులు ఉంటే.. ఆ దేశానికి సంబంధించిన పరపతి బాగున్నట్టు లెక్క. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనదేశ విదేశీ మారకద్ర నిల్వలు బాగానే ఉన్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధాలు ముగిసే పరిస్థితి కనిపించకపోవడంతో క్రుడ్ ఆయిల్ ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఎరువుల ధరలు కూడా భారీగా పెరుగుతాయని సమాచారం. దీనివల్ల ఫారెక్స్ నిల్వలు మరింత దారుణంగా కరిగిపోయే ప్రమాదం ఉంది.మన దేశానికి విదేశాల నుంచి వచ్చే డబ్బులో గల్ఫ్ ప్రాంతం నుంచి అధికంగా వస్తుంది. అక్కడ యుద్ధం వల్ల పరిస్థితులు మారిపోయాయి. మనవాళ్లు పంపే డబ్బు పూర్తిగా తగ్గిపోయింది. పైగా మన ఎగుమతుల వల రావాల్సిన డాలర్ల ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. దీనివల్ల మనకు రావలసిన డబ్బు రాకపోగా.. ఉన్న డబ్బు ఖర్చు అవుతుంది. అందువల్లే ప్రధానమంత్రి ఆ స్థాయిలో హెచ్చరికలు చేశారు.అయితే, దేశ ఆర్థిక భద్రత దృష్ట్యా ఈ కఠిన నిర్ణయాలు తప్పవని బీజేపీ వర్గాలు సమర్థించుకుంటున్నాయి.

# ప్లస్ టూ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ, మే 13, (న్యూస్ పల్స్) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 2026 సంవత్సరానికి గాను 12వ తరగతి ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 85.20గా నమోదైంది. గతేడాది నమోదైన 88.39 శాతంతో పోలిస్తే ఇది సుమారు 3 శాతం తగ్గడం గమనార్హం.ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 17,68,968 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎప్పటిలాగే, ఈసారి కూడా ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. బాలికల ఉత్తీర్ణత శాతం 88.86గా ఉండగా, బాలుర ఉత్తీర్ణత శాతం 82.13గా నమోదైంది. అబ్బాయిల కంటే అమ్మాయిలు 6.73 శాతం అధికంగా ఉత్తీర్ణులయ్యారు.ప్రాంతాల వారీగా చూస్తే, కేరళలోని తిరువనంతపురం 95.62 శాతం ఉత్తీర్ణతతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ రీజియన్ 72.43 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఈసారి సుమారు 1,63,000 మంది విద్యార్థులు కంపార్ట్‌మెంట్ (సప్లిమెంటరీ) కేటగిరీలో ఉన్నారు. ఈ సంఖ్య గతేడాదితో పోలిస్తే 2 శాతానికి పెరిగింది. మరోవైపు, 94,000 మందికి పైగా విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించగా, 17,000 మందికి పైగా 95 శాతానికి పైగా స్కోర్ చేశారు.విద్యార్థులు తమ ఫలితాలను సీబీఎస్ఈ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. మార్క్‌షీట్లు కూడా అందుబాటులో ఉంచినట్లు బోర్డు తెలిపింది.

## పొన్నం వర్సెస్ మహేష్ కుమార్ గౌడ్
## మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు



హైదరాబాద్బండి భగీరథ్ కేసులో నిందితుడు, బాధితురాలు ఒకే కులానికి చెందిన వారు కాబట్టి పెద్దమనుషుల ద్వారా పెళ్లి చేసి సమస్య పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దానిపై టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు వ్యక్తిగతం అని, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేసారు.

# హైదరాబాద్‌లో ఉబెర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణ



హైదరాబాద్..ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉబెర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. బుధవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుూ) దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలంగాణలో ఉబెర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను దారా ఖోస్రోషాహి వివరించారు.హైదరాబాద్‌లో ఉబెర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్లు వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తరణకు ఆసక్తి చూపుతున్నట్లు దారా ఖోస్రోషాహి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం ఉండాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని ఉబెర్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు.మెట్రో స్టేషన్ల దగ్గర తగిన పార్కింగ్ సౌకర్యం లేదని ఆయన తెలిపారు. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈవీ ఛార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబెర్ ప్రతినిధి బృందం తెలిపింది.హైదరాబాద్‌కు సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబెర్ ప్రతినిధులకు వివరించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు.శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే ఫ్యూచర్ సిటీ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి సీఈఓ దారా ఖోస్రోషాహి ఆసక్తి చూపించారు.ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (జదీూ) మధు కన్నన్, ఉబెర్ ఇండియా ఒ సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# మెగా గ్రోత్ కారిడార్ పైన సీఎం సమీక్ష



ఎంసిఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో మెగా గ్రోత్ కారిడార్ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష ..

హాజరైన సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్,తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఒ డైరెక్టర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి,డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్ రెడ్డి,ఉన్నతాధికారులు

ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్ లకి ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుచేయాలి ..
అవసరమైన ఎస్టీపీ లు డిజైన్ చేయాలి
రాబోయే ఎయిర్ పోర్టు లను దృష్టి లో ఉంచుకొని రోడ్ లను నిర్మించాలి..
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ల నిర్మాణం లో సాంకేతికత ను వినియోగించుకోవాలి..
ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి..
లీజ్ కు తీసుకునే వాహనాలు కూడా ఈవీ వే ఉండాలి..
ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా ఉండాలి..
అర్బన్ సెంట్రిక్ డెవలప్మెంట్ ప్లానింగ్ ఉండాలి..
సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ,
వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు
అర్బన్ ప్లానింగ్ లో తప్పని సరిగా ఉండాలి.
మున్సిపాలిటీ లలో సోలార్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి..
పట్టణాలు ,నగరాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి..
ప్రతి చోట స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలి..
ఆయా నగరాలు,పట్టణాల జనాభా తగినట్లు స్థానికం గా డిజైన్ చేసుకోవాలి..
ట్రాఫిక్ నియంత్రణ పైన ఏఐ వినియోగం పైన సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలి
సీవరేజ్ అండ్ వేస్ట్ వాటర్ మానేజ్మెంట్ బోర్డు నుంచి శుద్ధి చేసిన నీటినే భవన నిర్మాణాల్లో వాడేలా నిబంధన పెట్టాలి..
వరంగల్ ఎయిర్ పోర్ట్ కు కావాల్సిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి..
సింగరేణి పరిధి లో ఉన్న అన్ని మున్సిపాలిటీ లను ఒక యూనిట్ గా చేయాలి
సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులను స్థానికం గానే ఖర్చు చేయాలి..
నల్గొండ,యాదగిరి గుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు..
ఆదిలాబాద్, నాగోబా ,బాసర,కడెం ప్రాజెక్ట్ లను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలి..
కృష్ణా పుష్కరాలను దృష్టి లో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి..
మహబూబ్ నగర్,భూత్పూర్,జడ్చర్ల లను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలి..
కొత్తగూడం,పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు..
రేడియల్ రోడ్లు పెద్ద మున్సిపాలిటీ లకు సమీపం లో ఉండేలా డిజైన్ చేయాలి..
వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ప్రతిదీ డిజైన్ చేయాలి..
వరంగల్,కరీంనగర్, ఖమ్మం కారిడార్ భవిష్యత్ తెలంగాణ కు చాలా కీలకం..
ఎయిర్ పోర్ట్ రాక తో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయి..
ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ను డిఫెన్స్ ఆధ్వర్యం లో ఏర్పాటు కాబోతుంది..
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్మార్ట్ పోల్స్,రోడ్స్,ఎస్ టీ పీ లు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి,ఈవీ వంటి అంశాల పైన ప్రతి చోట ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు పోవాలి ..

## హైదరాబాద్ లో ఆగని నేపాలీల ఆరాచకాలు

హైదరాబాద్ మే 13, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువక ముందే హైదరాబాద్‌లో మరోచోట నేపాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్లు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జవహర్‌నగర్ పోలీసులు ఆ ఇంట్లో హార్డ్ డిస్కులు, సీసీ కెమెరా ఫుటేజీని సేకరించారు.మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) వద్ద కొంతకాలంగా ఓ నేపాలీ జంట నమ్మకంగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి తమ బంధువుల బర్త్ డే వేడుకలు చేసుకుంటామని అడిగితే అందుకు వారు ఒప్పుకున్నారు. కొందరిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు ఆ సిబ్బందితో బర్త్ డే కేక్ కట్ చేపించారు. తరువాత భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేసి, వారిని బెదిరించి కాళ్లు, చేతులు కట్టేశారు. తమను ప్రాణాలతో వదిలేయమని దంపతులు వేడుకోవడంతో, ఇంట్లోని నగలు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు.దోపిడీ అనంతరం నిందితులు దంపతులకు మత్తుమందు కలిపిన పదార్థాలను తినిపించి, గదిలో బంధించి బయట తాళాలు వేసి పరారయ్యారు. మత్తు ప్రభావం వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకు వారు స్పృహలోకి రాలేదుని తెలుస్తోంది. ఆ తరువాత ప్రొఫెసర్ కిటికీలో నుంచి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు ఎనిమిది మంది ఈ దోపిడీలో పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం అందగా, మల్కాజిగిరి సీపీ సుమతి ఘటనాస్థలిని సందర్శించి దర్యాప్తును వేగవంతం చేశారు. నేపాలీ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.హైదరాబాద్‌లో నేపాల్ గ్యాంగ్ లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పనిచేస్తున్న వారిపై ఇంటి యజమానులు నిఘా ఉంచాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీపీ నగర వాసులకు సూచించారు. పని మనుషుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏమైనా అనుమానం ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. అనుమానిత వ్యక్తులను ఇళ్లోకి రానివ్వకూడదని, బంగారం, నగదు లాంటివి జాగ్రత్తగా ఉంచుకోవాలని.. వాటి గురించి పనిమనుషులు, సిబ్బందికి అంతగా తెలియకుండా జాగ్రత్తలు సూచించారు. అంతలోనే మల్కాజిగిరి పరిధిలో నేపాలీ గ్యాంగ్ బర్త్ డే వేడుకలు చేసుకుంటామని యజమానులను నమ్మించి మోసం చేశారు.

# ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలల్లో పాల్గొనే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

## మే 13 నుంచి 18 వరకు అవకాశం.

## :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 13 2026**ములుగు జిల్లాలో మే 20 నుంచి 22 వరకు నిర్వహించే ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలలో పాల్గొనేందుకు జిల్లా ప్రజలు, కళాకారులు, క్రీడాకారులు, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.



ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, ఉత్సవాలపై ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని, సోషల్ మీడియా, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

క్రీడల విభాగం లో వాలీబాల్, చెస్, క్యారమ్స్ , సాంస్కృతిక కార్యక్రమాల విభాగంలో రంగోళి పోటీ, ఫుడ్ స్టాల్లు, మెహందీ పోటీ, హెయిర్ స్టైల్ పోటీ, టగ్ ఆఫ్ వార్, గిరిజన నృత్య ప్రదర్శన, కవి సమ్మేళనం లలో పాల్గొనే వారు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అదే విధంగా ములుగు అభివృద్ధి,ప్లాస్టిక్ రహిత ములుగు,డ్రగ్స్ రహిత ములుగు అనే మూడు అంశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ విభాగం లో ఒక టీమ్‌కు 3 మంది చొప్పున, ప్రతి అంశంపై 5 టీమ్‌ల వరకు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆసక్తి కలిగిన ప్రజలు, మహిళలు, కళాకారులు,విద్యార్థులు, క్రీడాకారులు మే 13 నుంచి మే 18, 2026 వరకు ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి ధర్మ నాయక్ సెల్ నంబర్ 7032153610 లేదా డివైస్ఓ రామ్మోహన్ 7207503775 కు ఆన్‌లైన్ విధానం లో వాట్సాప్ ద్వారా తమ వివరాలు పంపించాలని, ఆఫ్‌లైన్ విధానంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కార్యాలయం లేదా జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయం లో తేది.18.5.2026 సాయంత్రం 5.00 గంటలలోపు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మహిళ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి మంత్రి సీతక్క



హైదరాబాద్ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఈ నెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న "మహిళా వారోత్సవాలు" రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జీవనోపాధి కార్యక్రమాలు, ఆర్థిక స్వావలంబన చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా వారోత్సవాల కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు. ప్రతిరోజూ భిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలను చాటిచెప్పే విధంగా షెడ్యూల్ రూపొందించాలన్నారు. కనీసం 4 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా సంఘ సభ్యుల విజయగాథలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా సాధించిన ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, మహిళల నాయకత్వ వికాసం, సామాజిక మార్పు వంటి అంశాలను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీఎం చేతుల మీదుగా మహిళా సాధికారత, మహిళా విజయాల ఆవిష్కరణ ఉంటుందన్నారు.
"ఇందిరా మహిళాశక్తి" కార్యక్రమం కింద మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని మంత్రి సమీక్షించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి, వ్యాపార అవకాశాల కల్పనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.
ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ దానకిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి నంబర్లుకు దరఖాస్తుల ఆహ్వానం సర్పంచ్ శ్రీలత



**ములుగుజిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 13 2026 ఏటూరు నాగారం**ఏటూరునాగారం గ్రామపంచాయతీలో గల 16 వార్డుల్లో నిరుపేద మధ్యతరగతి ఇంటి నెంబర్లు లేని యజమానులు ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీకి నేరుగా వచ్చి దరఖాస్తు అందజేస్తే వారికి ఇంటి నెంబర్లు పది రోజులలో వారికి ఇంటికి చేరే విధంగా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరుతున్నాము. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులు వారి ఇండ్లను బై నెంబర్లు కూడా తీసుకునే అవకాశం కల్పించడం జరుగుతుంది. సంబంధిత వార్డు నెంబర్ తో కలిసి సమాచారాన్ని గ్రామపంచాయతీకి ప్రజలు అందించాల్సిందిగా కోరుతున్నాము. పంచాయతీ కార్యదర్శినీ కలిసి వివరాలను అందించగలరు.

. అంతేకాకుండా కేవలం ప్రభుత్వ గ్రామ పంచాయతీ చాలన్ చెల్లించి పొందాల్సి ఉంటుందని, ఎవరికి ఎలాంటి రూపాయి ఇవ్వకుండానే ఇంటి నంబర్ వస్తుంది. ప్రలోబాలకు గురికాకుండా ఎవరికి ఏ ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా మీ ఇంటి నంబర్‌ను పొందగలిగే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి

## శంభుల ఉషశ్రీ ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు.

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క సూచనల మేరకు ఈరోజు ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు ,బండి భగీరథ పైన ఫోక్సో కేసు నమోదు చేసిన కారణంగా, సాయి భగీరథని వెంటనే అరెస్టు చేయాలని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,నిరసనను చేయడం జరిగింది.









ఈ సందర్భంగా బాగ్ అంబర్‌పేట్ లోని ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యాలయం నుండి, బండి సంజయ్ ప్లకార్డులను పట్టుకొని బండి సాయి భగీరథని అరెస్టు చేయాలని, బండి సంజయ్ గారిని మంత్రివర్గం నుండి భర్తరాఫ్ చేయాలని స్లోగన్ ఇస్తూ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ తన జిల్లా కమిటీ సభ్యులతో నిరసన ర్యాలీని శ్రీ రమణ చౌరస్తాలోని అంబేద్కర్ స్టాచు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ,

1.కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉండగా మహిళలకు రక్షణ కరువైంది అన్నారు.

2. బేటి పడావో బేటి బచావో అంటూ నినాదంతో ముందుకు వచ్చి అధికారంలోకి వస్తున్నారు.

3. బిజెపి అధికారంలోకి వచ్చాక బిజెపి పాలిత ప్రాంతాలలోని ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ యొక్క మహిళలను లైంగికంగా వేధించిన కేసులలో నిందితులుగా ఉన్నారని, ఎప్స్టిమ్ ఫైల్ ద్వారా బయటపడిన వారందరికీ ప్రధాని మోదీ రాజకీయంగా రక్షణను కల్పిస్తున్నారని వారు అన్నారు

4. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథను కూడా బిజెపి పార్టీ నాయకులు అండగా నిల్చోని వారిని కాపాడుతూ వస్తున్నారు అని అన్నారు.

5. బిజెపిలోని మహిళా నాయకులు కూడా ఈ యొక్క మైనర్ బాలికపై జరిగిన అత్యాచారానికి అండగా నిలబడకుండా, మైనర్ బాలికకు జరిగిన అన్యాయం పట్ల మాట్లాడకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నాను.

6. మైనర్ బాలికకు న్యాయం జరిగే దాకా తమ పోరాటం మహిళా కాంగ్రెస్ తరపున జరుగుతూ ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటసుబ్బమ్మ, జిల్లా సెక్రటరీలు స్వరూప, సోనియా, మేరీ, లావణ్య, కాంసెన్సీ ప్రెసిడెంట్లు కమల, ఫర్జానా బేగం, బ్లాక్ ప్రెసిడెంట్ లు శ్రీదేవి, ప్రియాంక, రూపాలి, గౌసియా బేగం, డివిజన్ ప్రెసిడెంట్లు అనురాధ, సంధ్య, మాధవి, భవాని,రోజి, సెలీనా జ్ఞానేశ్వరి, రేఖ సింగ్, సంధ్య బాయ్, అప్స షబ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# గండం గట్టెక్కింది... బలపరీక్షలో నెగ్గిన విజయ్



చెన్నై, మే 14, (న్యూస్ పల్స్)c తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గింది. విజయ్ టీవీకే పార్టీకి అన్నాడీఎంకే పార్టీ తిరుగుబాటు ఎమ్మెల్యేల మద్దతు లభించడంతో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. టీవీకే ఎమ్మెల్యేలు 106 మంది, 5 పార్టీల మద్దతుతో పాటు అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేల ఓట్లు సాధించి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తన మెజార్టీని నిరూపించుకున్నారు. టీవీకే ప్రభుత్వానికి మద్దతుగా 144 మంది ఎమ్మెల్యేలు (అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కలిసి), వ్యతిరేకంగా 22 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ప్రతిపక్ష డీఎంకే పార్టీ వారి మద్దతుదారులు ఈ ఓటింగ్ సమయంలో సభ నుంచి వాకౌట్ చేశారు.ఇతర అసెంబ్లీలలో జరిగే సాధారణ ఓటింగ్‌లా కాకుండా స్పీకర్ ఒక్కో ఎమ్మెల్యే పేరు పిలుస్తూ వారి సమ్మతిని నమోదు చేసుకున్నారు. విజయ్ టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్, వీసీకే, వామపక్షాలు, ఐయూఎంఎల్ పార్టీలు మద్దతిచ్చాయి. వీరితో పాటు అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కూడా విజయ్ ప్రభుత్వానికి అనుకూలంగా ఓటేశారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి 107 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే అసెంబ్లీలో మెజారిటీని నిరూపించుకోవడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు కావాలి. గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఇదివరకే మే 13న బలనిరూపణకు అవకాశం ఇచ్చారు. అందులో భాగంగా విజయ్ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలతో పాటు విడుదలై సిరుత్తైగల్ కచ్చి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీల మద్దతు కూటగట్టారు. ఆదివారం నాడు చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 9 మంది నేతలు మంత్రులుగా ప్రమాణం చేశారు. సోమవారం నాడు అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. స్పీకర్ ఓటు చాన్స్ లేకపోతే కష్టమయ్యేది..

వాస్తవానికి విజయ్ పార్టీ 108 స్థానాల్లో నెగ్గా సాధారణ మెజారిటీకి 10 స్థానాలు తక్కువయ్యాయి. దాంతో కాంగ్రెస్ సహా ఇతర చిన్నపార్టీల మద్దతుతో 120 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు ఇచ్చిన లేఖలో విజయ్ పేర్కొన్నారు. అయితే విజయ్ పెరంబూర్ స్థానంలో ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా, తిరుచ్చి ఈస్ట్ స్థానానికి ప్రాతినిధ్యం ప్రస్తుతం ఉండదు. దాంతో టీవీకే బలం 107 కాగా, ఒకే ఒక్క ఓటుతో నెగ్గిన టీవీకే ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని, లోపాలు ఉన్నాయని మాజీ మంత్రి కోర్టును ఆశ్రయించడంతో కేసు విచారణలో ఉండటంతో టీవీకే ఎమ్మెల్యే ఓటు వేయకూడదని కోర్టు తీర్పు ఇచ్చింది. దాంతో టీవీకే బలం 106కి తగ్గగా, మద్దతు పార్టీలతో కలిపితే ప్రభుత్వ బలం 118 అయింది. ఒకవేళ స్పీకర్ ఓటు వేయడానికి అవకాశం లేకపోతే సాధారణ మెజారిటీకి ఒక్క ఓటు తగ్గేది.అన్నాడీఎంకేలో వర్గాల చీలిక విజయ్ కు కలిసొచ్చింది. ఎస్.పి.వేలుమణి, సి.వి.షణ్ముగం నేతృత్వంలోని ౦ఎంఆఓఐ ఎమ్మెల్యేలు టీవీకే ప్రభుత్వానికి మద్దతుగా ఓటు వేశారు. సపోర్ట్ చేసిన ఓట్లు 144 రాగా, వ్యతిరేకంగా 22 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. డిఎంకె, దాని మిత్రపక్షాలు ఓటింగ్ సమయంలో సభ నుంచి వాకౌట్ చేశాయి. పీఎంకే నలుగురు ఎమ్మెల్యేలు, బీజేపీ ఎమ్మెల్యే సహా 5 మంది తటస్థంగా ఉన్నారు.

## బంగారం, వెండి దిగుమతులపై సుంకం రెట్టింపు...

న్యూఢిల్లీ, మే 13, (న్యూస్ పల్స్) ఏడాదిపాటు బంగారం కొనడం నిలిపివేయాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల సూచించారు. అంతలోనే బంగారం, వెండితో పాటు ప్లాటినం దిగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వెండి, బంగారం, ప్లాటినంపై దిగుమతి సుంకాన్ని భారీగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 5 శాతంగా ఉన్న కస్టమ్స్ డ్యూటీని ఏకంగా రెట్టింపు చేస్తూ 10 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త నిబంధన బుధవారం నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ ఈ నిర్ణయంతో దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత భారంగా మారనుంది. ప్రభుత్వం ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10 శాతానికి పెంచగా.. దీనిపై 5 శాతం వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్ (౦ఎఆఅ) వర్తిస్తుంది. దీనితో మొత్తం పన్ను 15 శాతానికి పెరిగింది. ప్లాటినం మరియు జ్యువెలరీ ఫైండింగ్స్ (పిన్స్, హుక్స్) పై కూడా 10 శాతం ట్యాక్స్ విధించింది. గడిచిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో బంగారం దిగుమతులు రికార్డు స్థాయిలో 71.98 బిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత భారత్ రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉంది. ఈ క్రమంలో బంగారం కొనుగోలును తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల దేశప్రజలను కోరారు. పెరిగిన దిగుమతులను అరికట్టడానికి, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి కేంద్రం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.బంగారం, వెండి ఇతర విలువైన లోహాల దిగుమతి సుంకాన్ని పెంచడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం.. దేశంలోకి వాటి దిగుమతిని నియంత్రించడం, తద్వారా వాణిజ్య లోటును తగ్గించడం, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడం ద్వారా భారత రూపాయిని బలోపేతం చేయాలని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం వల్ల ఏర్పాడిన ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి ఈ కఠిన చర్య తీసుకున్నారు.

మార్కెట్, పెట్టుబడిదారులపై ప్రభావం

దిగుమతి సుంకం పెరగడం వల్ల బంగారం, వెండి ధరలు ఒక్కో 10 గ్రాములకు రూ. 2000 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రధాని మోదీ విజ్ఞప్తి, ఆపై దిగుమంతి సుంకం పెంపు ప్రకటన వచ్చిన తరువాత, టైటాన్, కళ్యాణ్ జ్యువెలర్స్, సెన్కో గోల్డ్, స్కై గోల్డ్ వంటి కంపెనీల షేర్లపై ప్రభావం కనిపించవచ్చు.

పెరగనున్న స్మగ్లింగ్ ప్రమాదం

దిగుమతి సుంకాన్ని 6 శాతం నుండి 15 శాతానికి పెంచడం స్మగ్లర్లకు ఇది ఒక పెద్ద ప్రోత్సాహకంగా మారుతుంది. ఎందుకంటే సుంకం తక్కువగా ఉన్నప్పుడు మార్జిన్ తక్కువగా వస్తుంది. ఇప్పుడు 15 శాతం సుంకం, 3 శాతం ఊు కలిపి మొత్తం పన్నులో 18 శాతం వ్యత్యాసం ఉంటుంది. దుబాయ్ వంటి అంతర్జాతీయ మార్కెట్లు, భారత మార్కెట్ల మధ్య కిలో బంగారంపై ఇప్పుడు 11 లక్షల కంటే ఎక్కువ వ్యత్యాసం రానుంది. దాంతో ఇది స్మగ్లింగ్, అక్రమ నెట్‌వర్క్ పనులు చేసే వారు ఎక్కువ యాక్టివ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఎయిర్ పోర్టులలో అధికారులు మరింత అప్రమత్తంగా తనిఖీలు చేపట్టనున్నారు.

# చంద్రబాబు.. ది గ్రేట్...



విజయవాడ, మే 13, ఏపీ సీఎం చంద్రబాబు వయసుకు మించి కష్టపడుతున్నారు. ఒకవైపు రాష్ట్ర పాలన చూస్తూనే మరోవైపు జాతీయ స్థాయిలో సైతం నిత్య పర్యటనలు చేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో వరుసగా భేటీలు జరుపుతున్నారు. నిత్య సమీక్షలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలో సంప్రదింపులు జరుపుతున్నారు. ఎన్ డి ఏ సమావేశాలకు హాజరవుతున్నారు. బిజెపితో పాటు ఎన్డీఏ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రభుత్వాలు కొలువు తీరుతున్న సమయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు హాజరవుతున్నారు. గత వారం రోజులుగా సీఎం చంద్రబాబు షెడ్యూల్ ను పరిశీలిస్తే.. క్షణం తీరిక లేకుండా గడుపుతున్న పరిస్థితి. ఈ వయసులో కూడా ఆయన కష్టపడుతున్న తీరు మాత్రం ఆకట్టుకుంటుంది.పశ్చిమ బెంగాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. 15 సంవత్సరాల మమతా పాలనను తెరదించుతూ కాషాయ జండా ఎగురవేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సువేందూ అధికారి ప్రమాణం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఎన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కు ప్రత్యేక ఆహ్వానం అందింది. దీంతో కార్యక్రమానికి హాజరైన చంద్రబాబుకు కేంద్ర పెద్దలు గౌరవభావంతో చూశారు. చాలా ప్రాధాన్యం ఇచ్చారు. బిజెపిలో కొనసాగుతున్న బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.పశ్చిమ బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకారం నుంచి హైదరాబాద్ చేరుకున్నారు చంద్రబాబు. అదే సమయంలో హైదరాబాద్ వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ నేరుగా చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. అక్కడ గంటపాటు గడిపారు మోడీ. అయితే ఆ పర్యటన ముగిసిన వెంటనే ఢిల్లీ బాట పట్టారు చంద్రబాబు. నిన్న రోజంతా కేంద్ర మంత్రులను కలిసి ఏపీలో కీలక ప్రాజెక్టుల కు సంబంధించిన అంశాలను చర్చించారు. సాయంత్రం ఉన్నత స్థాయి సదస్సులో సైతం పాల్గొన్నారు. ఢిల్లీలోనే రాత్రి బస చేశారు. మంగళవారం అస్సాం లో సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇలా క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు సీఎం చంద్రబాబు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ పాలనలో క్షణం తీరిక లేకుండా ఉంటూనే.. జాతీయస్థాయిలో సైతం అన్ని కార్యక్రమాలకు హాజరవుతున్నారు. నిజంగా చంద్రబాబు ఓపికకు హాట్సాఫ్ చెప్పాల్సిందే.

# 2027 నాటికి పోలవరం పూర్తి

ఏలూరు, మే 13, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పై కీలక అప్డేట్ వచ్చింది. మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ప్రకటన చేశారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని.. అదే నెలలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ ను కలిసిన తరువాత మంత్రి రామానాయుడు ప్రకటన చేయడం విశేషం. ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా పోలవరం ప్రాజెక్టును భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నత్తనడకన పనులు సాగాయి. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు వేగవంతం అయ్యాయి. ఏడాది కాలంలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది పోలవరం. ఎప్పటికప్పుడు మంత్రి నిమ్మల రామానాయుడు పర్యవేక్షిస్తున్నారు. సీఎం చంద్రబాబు సైతం నిత్య పరిశీలనలతో పాటు సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేయిస్తున్నారు. ఏడాది కాలంలో ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానుంది అని తెలుస్తుండడం మాత్రం శుభ పరిణామం.గోదావరి, కృష్ణా నదులను అనుసంధానిస్తూ ఏలూరు జిల్లా పోలవరం సమీపంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. అయితే 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించింది. ప్రారంభంలో రామ పాద సాగర్ గా పిలవబడిన ఈ పథకాన్ని పోలవరం ప్రాజెక్టు గా మార్చారు. 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నదీ ప్రవాహానికి కుడివైపున ఒక స్పిల్ వే నిర్మించారు. ఈ స్టిల్ వేకు అడ్డంగా 48 గేట్లతో ఒక బ్యారేజీ నిర్మాణం చేపడుతున్నారు. నదీ ప్రధాన ప్రవాహానికి అడ్డంగా ఆనకట్ట నిర్మించి.. ఆ ప్రవాహాన్ని కుడివైపున ఉన్న స్కిల్ వేలోకి మళ్ళిస్తారు. ఈ ప్రాజెక్టుకు గేట్లు ఉండవు. కేవలం రాక్ ఫీల్డ్ డ్యామ్ మాత్రమే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టులో 1118 మీటర్ల పొడవు ఉండే స్పిల్ వే ప్రత్యేకమైనది.దాదాపు 22 సంవత్సరాల కిందట పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. కానీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మాత్రమే ఈ ప్రాజెక్టుకు గుర్తింపు లభించింది. 2015లో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించారు. పోలవరం జాప్యం జరగడంతో పట్టిసీమను తెరపైకి తెచ్చారు. పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. 2015 లోనే దాదాపు 1300 కోట్లు ఖర్చు పెట్టి తొలి విడతగా పూర్తి చేశారు. అయితే మరో ఏడాది కాలంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసి? ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా పనులు చేయిస్తున్నారు. మరో ఏడాదిలో పోలవరం ప్రాజెక్టు అందుబాటులోకి వస్తుండడం మాత్రం నిజంగా శుభ పరిణామం.

# బీజేపీతో కయ్యమేనా

విజయవాడ, మే 13, పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీతో ఒక రకమైన అప్రకటిత మిత్రత్వం కొనసాగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తన రాజకీయ వ్యూహాన్ని సమూలంగా మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు చేసిన సెవెన్ అప్పీల్స్ పిలుపుపై వైసీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఇది కేవలం ఒక విధానపరమైన విమర్శ మాత్రమే కాదని, బీజేపీతో తెగతెంపులు చేసుకునే దిశగా పడుతున్న తొలి అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన వైసీపీ అధికార ప్రతినిధి పేర్ని, ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రజలకు నీతులు చెప్పే ముందు మోదీ ఆ సూత్రాలను స్వయంగా ఆచరించి చూపాలి అంటూ ఎద్దేవా చేశారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులకు ప్రజలే కారణమన్నట్లుగా ప్రధాని వ్యవహరించడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ముఖ్యంగా బంగారం కొనుగోళ్లు ఆపాలని, విదేశీ పర్యటనలు వాయిదా వేసుకోవాలని చెప్పడం కాదని మోదీ ఆచరించాలన్నారు. తమిళనాడులో సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రి కజగం సాధించిన విజయం, అక్కడ ఆయన అనుసరిస్తున్న రాజకీయ పంథా జగన్‌ను ఆకర్షించినట్లు కనిపిస్తోంది. విజయ్ నేరుగా రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌తో జతకట్టి అక్కడ అధికారంలోకి రావడంతో, జగన్ కూడా అదే తరహా ప్రయోగానికి సిద్ధమవుతున్నారని సమాచారం. బీజేపీ , టీడీపీ,జనసేన ఒకే కూటమిలో ఉండటంతో జగన్ ఇక బీజేపీపై ఆశలు వదులుకున్నట్లు తెలుస్తోంది. చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్న జగన్, ఇప్పుడు మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బీజేపీ కూటమిని ఢీకొట్టాలంటే కాంగ్రెస్‌తో కలవడమే ఏకైక మార్గమని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. విజయ్ పార్టీని నెత్తికెక్కించుకున్న వైసీపీ సోషల్ మీడియా విభాగాలు కూడా, బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపించడం ద్వారా కాంగ్రెస్ వైపు వెళ్లేందుకు క్షేత్రస్థాయిలో సంకేతాలు పంపుతున్నాయి.రాష్ట్రంలో టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి బలంగా ఉండటంతో, జగన్ ఇక తన పోరాటాన్ని నేరుగా కేంద్రంపైకి మళ్లించాలని నిర్ణయించుకున్నారు. గతంలో విభజన హామీలు, ప్రత్యేక హోదా విషయాల్లో కేంద్రంపై మెతక వైఖరి అవలంబించారనే విమర్శలను చెరిపివేసేందుకు మోదీని నేరుగా టార్గెట్ చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇటీవల పార్లమెంట్ లో ప్రత్యేకహోదా అంశాన్ని వైసీపీ ఎంపీలు ప్రస్తావించారు. ప్రధాని మోదీ విఫలమవుతున్నారని వైసీపీ అధికారికంగా ప్రకటించడం అంటే, భవిష్యత్తులో బీజేపీతో దోస్తీకి శాశ్వతంగా ముగింపు పలికినట్లేనని భావించవచ్చు. విజయ్ స్ఫూర్తితో కాంగ్రెస్ వైపు అడుగులు వేయడం ద్వారా జగన్ తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు. ఒకవేళ జగన్ నిజంగానే కాంగ్రెస్‌తో జట్టు కడితే, అది ఏపీలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా పెద్ద సంచలనంగా మారనుంది.

## హైదరాబాద్లో మరో నేపాలీ గ్యాంగ్ భారీ దోపిడి

మేడ్చల్ మాజీ ఐపీఎస్ భార్య హత్య ఉదంతం మరువకముందే నేపాలీ గ్యాంగ్ మరో దారుణంకి దిగింది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల్ఫ్ ఎంక్లేవ్లో నివాసం ఉండే డా. విజయలక్ష్మి, మురళీమోహన్ దంపతులకు మత్తు మందు ఇచ్చి, కాళ్లు చేతులు కట్టేసి దోపిడీకి పాల్పడింది. 60 తులాల బంగారం, రూ. 30 వేలు దొంగలించినట్లు గుర్తించారు. 13 రోజుల క్రితం పనిలో చేరిన ఇద్దరు నేపాలీలతో పాటు మరో ఐదుగురు కలిసి ఈ దోపిడీకి పాల్పడినట్లు సమాచారం.

### యువకుడి ఆత్మహత్యాయత్నం

జనగామలో దారుణం జరిగింది. అఖిల్ అనే యువకుడు ఒంటి పై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అఖిల్ ఓ మహిళతో గత కొన్ని రోజులుగా సహజీవనం చేస్తున్నాడు. ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడి సదరు మహిళ గత వారం రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసింది.

## విజయవాడ యువకుడి దారుణ హత్య..



విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలో దారుణం జరిగింది నగరంలోని రాణిగారితోటకు చెందిన మీసాల కుమార్ అలియాస్ కృపారావు(30)ని గుర్తి తెలియని వ్యక్తులు నాపరాయి, బీరు సీసాలతో కొట్టి హత్య చేశారు..పెయింటింగ్ పనిచేస్తూ రాణిగారితోటలో ఉంటున్న కుమార్‌కు ఐదేళ్ల క్రితం మౌనికతో వివాహం జరిగింది. న్యూరాజరాజేశ్వరిపేటలోని కేజీఎఫ్ అపార్టుమెంట్స్ వద్ద రాత్రి కుమార్‌పై దాడి జరిగింది.పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కుమార్ని ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలోనే మృతి చెందాడు. హత్య కేసులో ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారంపాత గొడవలే హత్యకు కారణమని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు.

# సినీ హీరోలను వాడేసుకుంటున్న ఫ్యాన్

విజయవాడ, మే 13, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చాలా విచిత్రంగా ఉంటాయి. వ్యూహాత్మకంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా చేసే ప్రయత్నాలు బాగా ఆకట్టుకుంటాయి. ప్రధానంగా సినీ హీరోల అభిమానులను తన వైపునకు తిప్పుకునే ప్రయత్నంలో వైసిపి చేసే రాజకీయం మామూలుగా ఉండదు. ప్రస్తుతం టాలీవుడ్ ప్రముఖ హీరోల అభిమానులను వారికి తెలియకుండానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టర్న్ చేసుకోగలదు. అంత గొప్ప వ్యూహం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంతం. టిడిపి కూటమికి సినీ గ్లామర్ ఉంది. నందమూరి తో పాటు ఇతర సినీ పెద్దల అభిమానం ఉంది. జనసేనకు మెగా కాంపౌండ్ వాల్ నుంచి బలమైన సపోర్ట్ లభిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆ స్థాయిలో లేదు. అందుకే ప్రముఖ హీరోల అభిమానులను వైసీపీ వైపు తిప్పుకునేందుకు సోషల్ మీడియాలో పెద్ద ప్రయత్నమే చేసింది. ఆ హీరోలంతా జగన్మోహన్ రెడ్డికి అభిమానులు అన్నట్టు సోషల్ మీడియాలో బిల్డప్ ఇస్తోంది.యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ విషయంలో అటువంటి ప్రచారమే చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికీ చేస్తూనే ఉంది. ప్రభాస్ పెదనాన్న రెబల్ స్టార్ కృష్ణంరాజు. ఆయన బిజెపిలో ఉండేవారు. బిజెపి నేతగానే చనిపోయారు. ఒకానొక దశలో కృష్ణం రాజు జనసేనలో చేరుతారని అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ఆయన అకాల మృతి చెందారు. ఆ సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కృష్ణంరాజు స్వగ్రామంలో పెద్ద కర్మ నిర్వహించారు. ఆ సమయంలో అయితే రాజశేఖర్ రెడ్డి పై కృష్ణంరాజుకు ఎంతో అభిమానం ఉండేదన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేశారు. సహజంగానే రాజకీయ సినీ రంగాలకు దగ్గర సంబంధాలు ఉంటాయి. అప్పట్లో కృష్ణంరాజును రాజా అని రాజశేఖర్ రెడ్డి సంబోధించేవారని స్వయంగా రెబల్ స్టార్ ప్రకటించారు. దానిని పట్టుకొని యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తమ వాడే అన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే దీనిని గుర్తించిన కృష్ణంరాజు భార్య ఏకంగా కూటమికి మద్దతు ప్రకటించడంతోపాటు ప్రచారం చేశారు. అయినా సరే ఇప్పటికీ ప్రభాస్ అభిమానులను వైసీపీ వైపు తిప్పుకోవడానికి ఆ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు.మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను సైతం వైసీపీ నిత్యం ఆకర్షిస్తూనే ఉంటుంది. నందమూరి, నారా ఫ్యామిలీలతో జూనియర్ ఎన్టీఆర్ కు గ్యాప్ ఉందంటూ ప్రచారం చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ సోషల్ మీడియా ముందుంటుంది. మంత్రి నారా లోకేష్ కోసం జూనియర్ ఎన్టీఆర్ ను పార్టీలో తొక్కేశారు అంటూ ప్రచారం చేయడంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పాత్ర ఉంది. సినిమాలే ప్రపంచం గా బతుకుతున్నారు జూనియర్ ఎన్టీఆర్. రాజకీయాల గురించి పట్టించుకునే స్థాయిలో లేరు ఆయన. అయితే అయిన దానికి కానీ దానికి ఫ్యాన్స్ మధ్య విభజన రేఖ గీసి.. వారిని తమ వైపు తిప్పుకునే పనిలో ఉంటుంది వైయస్సార్ కాంగ్రెస్. ఎప్పటికప్పుడు చంద్రబాబుతో పాటు లోకేష్ కు చెక్ పెట్టాలని జూనియర్ ఎన్టీఆర్ పేరును తెరపైకి తీసుకొస్తూ వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.అల్లు అర్జున్ విషయంలో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అతిగా వ్యవహరించింది అని చెప్పవచ్చు. మెగా కాంపౌండ్ వాల్ నుంచి అల్లు అర్జున్ ను వేరుచేసి చూపడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఉంది. మొన్నటి ఎన్నికలకు ముందు తనకు అత్యంత ఆత్మీయుడైన ఓ వైసిపి అభ్యర్థికి సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు అల్లు అర్జున్. అది మొదలు అల్లు అర్జున్ తమ వాడే అని చెప్పుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆయన సినిమాలు విడుదలైనప్పుడు హంగామా చేస్తూనే ఉంది. కేవలం పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని.. మెగా ఫ్యామిలీతో అల్లు అర్జున్ కు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వెనుక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంది. అలా అల్లు అర్జున్ అభిమానులను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం అన్నమాట.మహేష్ బాబును సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వదల్లేదు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తో సూపర్ స్టార్ కృష్ణకు మంచి సంబంధం ఉండేది. కృష్ణ వియ్యపురాలు గల్లా అరుణ కుమారి కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. కృష్ణ సిఫారసులతో రాజశేఖర్ రెడ్డి అప్పట్లో ఆమెను క్యాబినెట్లో తీసుకున్నారని కూడా ఒక టాక్ ఉంది. పైగా స్వతహాగా ఎన్టీఆర్ను వ్యతిరేకించిన కృష్ణ కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలం కొనసాగారు. అయితే రాజశేఖర్ రెడ్డి పై ఉన్న గౌరవంతోనే కృష్ణ సోదరుడు ఆదిశేషగిరిరావు జగన్ వెంటే అడుగులు వేశారు. అక్కడ తగినంత ప్రాధాన్యం లేకపోవడంతోనే ఆదిశేషగిరిరావు టిడిపిలోకి వచ్చేసారు. గల్లా అరుణ కుమారి తో పాటు ఆమె కుమారుడు జయదేవ్ సైతం టిడిపిలోకి వచ్చారు. జయదేవ్ స్వయానా మహేష్ బాబు బావ. రెండుసార్లు గుంటూరు ఎంపీగా గెలిచిన జయదేవ్ ను వెంటాడారు జగన్మోహన్ రెడ్డి. అందుకే మొన్నటి ఎన్నికలకు ముందు ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు జయదేవ్. అయినా సరే మహేష్ బాబును తమ వాడిగా చూపి ఓట్లు కొల్లగొట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. అయితే సోషల్ మీడియా యుగం కాబట్టి ప్రజలకు అన్ని తెలుసు. ముఖ్యంగా హీరోల అభిమానులకు సైతం నేటి రాజకీయాల పట్ల స్పష్టమైన అవగాహన ఉంది. అయినా సరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఓట్ల కోసం తపన పడుతోంది.

# టీడీపీలో కమిటీల లొల్లి...

గుంటూరు, మే 13, టిడిపి లో ఇటీవల రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. జాతీయస్థాయిలో మంత్రి నారా లోకేష్ అదేవిధంగా పలువురు ఎంపీలు కూడా ఉన్నారు. రాష్ట్రస్థాయిలో విస్తృతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేశారు. తద్వారా నియోజకవర్గాల వారీగా పార్టీని బలోపేతం చేయాలని, వచ్చే ఎన్నికల నాటికి పార్టీ విస్తృతంగా పుంజుకోవాలన్నది ప్రధాన ఉద్దేశం. ముఖ్యంగా వైసీపీకి బలంగా ఉన్న కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో పార్టీని విజయవంతంగా ముందుకు నడిపించేందుకు వీలుగా ఈ కమిటీలు పనిచేయాలన్నది చంద్రబాబు చేసిన దిశా నిర్దేశం. ఈ క్రమంలోనే కొత్తవారికి అదేవిధంగా యువతకు కూడా ప్రాధాన్యం కల్పించారు. వీరికి పార్టీ పరంగా అన్ని విధాల అండదండలు ఉంటాయని కూడా చెప్పారు. అయితే కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి నాయకులు కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీలకు సహకరించటం లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. కొత్తగా నియమించిన నాయకులు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలకు మధ్య వివాదాలు.. తలెత్తుతున్నాయి. దీంతో కొత్త నేతలు తమ పనులను చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. పేరుకు మాత్రం కొత్తగా నాయకత్వాన్ని నియమించారని, కానీ క్షేత్రస్థాయిలో ఉన్న సీనియర్ నేతలను తమ మాట వినేలా కనీసం సూచనలు చేసేలా ఏమాత్రం దిశా నిర్దేశం చేయకపోవడాన్ని కొత్త నేతలు తప్పుపడుతున్నారు. ఇప్పుడిప్పుడే బాధ్యతలు చేపట్టిన తమకు ఎమ్మెల్యేల నుంచి ఎంపీల నుంచి సహకారం లేకపోతే ఏ విధంగా ముందుకు సాగాలని కూడా క్వశ్చన్ చేస్తున్నారు. ఉదాహరణకు కడప నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి కొత్తగా నియమించిన కమిటీలకు ఏమాత్రం సహకరించడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది.అదేవిధంగా అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లోనూ ఇదే తరహా పరిస్థితి కనిపిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొత్తగా నాయకులను నియమించినప్పటికీ వారి ప్రభావం కూడా కనిపించడం లేదు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితులు తీవ్రతరం అవుతున్న వాతావరణం కనిపిస్తుంది. ఇది కొత్త నాయకత్వానికి ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు అయిన నాయకులకు కూడా ఇబ్బందికరంగా పరిస్థితులు తెచ్చేలాగా కనిపిస్తుంది. వీటిని సరిదిద్దాలని కొత్త నాయకత్వం పార్టీ అధిష్టానాన్ని కోరుతోంది.అయితే ఇప్పుడే కమిటీలను ఏర్పాటు చేశామని త్వరలో పుంజుకునే అవకాశం ఉందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చెబుతున్నారు. మరోవైపు రెండు మూడు మాసాల్లోనే స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకోవాలన్న ఉద్దేశంతోనే నూతనంగా కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే ఈ లక్ష్యం ఏ మేరకు సాధిస్తారు.. ఏ మేరకు విజయం సాధించగలుగుతారు అనేది కమిటీలు పనిచేసే తీరును బట్టి ఆధారపడి ఉంటుంది. కానీ అసలు పని చేసుకునేందుకు అవకాశం కల్పించే వాతావరణం లేకపోవడం సీనియర్ నాయకులు స్పందించకపోవడం సహకరించకపోవడం అంటూ ఇప్పుడు ప్రధాన సమస్యలుగా మారాయి. వీటిని తక్షణం పరిష్కరించే దిశగా పార్టీ అధిష్టానం దృష్టి పెట్టాలన్నది కొత్తగా ఏర్పడిన కమిటీలు కోరుతున్నాయి. వీటిని పరిష్కారం చేయనంతవరకు తాము ఏ ప్రయత్నం చేసిన వృధా అవుతుందని కొందరు చెబుతున్నారు. మొత్తంగా కొత్త కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు మాత్రం కొనసాగుతూనే ఉండడం గమనార్హం.

# త్యాగయ్యలకు దక్కని ఊరట పార్టీలు ఏదైనా అంతే

విజయవాడ, మే 13, ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు పలు విషయాలను ప్రస్తావిస్తూ.. ట్రోల్స్ చేస్తున్న విష యం తెలిసిందే. తాజాగా.. పిఠాపురం వర్మకుసంబంధించిన విషయాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా రు. గత 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వర్మ సీటును జనసేనకు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ విజయం కోసం.. వర్మ కృషి చేశారు. 70 వేల ఓట్లకు పైగా మెజారిటీతో నాడు.. పవన్ కళ్యాణ్ గెలుపు గుర్రం ఎక్కారు. ఈ క్రమంలో తన టికెట్‌ను త్యాగం చేసిన వర్మకు.. చంద్రబాబు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, అనూహ్య, అనివార్య కారణాలతో చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేయలేక పోయారన్నది వాస్తవం. ఇక, ఇటీవల నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతల నుంచి కూడా వర్మను పక్కన పెట్టారు. అయితే.. ఇక్కడే మరో కీలక విషయం ఉంది. పార్టీ ఇంచార్జ్ బాధ్యతల నుంచివర్మను తప్పించినా.. ఆయనకు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్ష పదవిని ఇచ్చారు. అంటే.. పార్టీ పరంగా వర్మకు ఇంకా మెరుగైన అవకాశమే ఉంది. కానీ, వైసీపీ నాయకులు మాత్రం వర్మకు ఏదో అన్యాయం జరిగిపోయిందని.. చంద్రబాబు మాట ఇచ్చి కూడా తప్పారని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమని అనుకున్నా.. గతంలో వైసీపీ కూ డా ఇలానే చేసిందన్న విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తించాల్సి ఉంటుంది. చిలకలూరి పేట నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేయాలని భావించిన మర్రి రాజశేఖర్ టికెట్‌ను లాక్కుని విడదల రజనీకి ఇచ్చారు. నిజానికి ఇప్పుడు పిఠాపురం తీసుకోవడం వెనుక టీడీపీకి కూటమి ప్రయోజనాలు ఉన్నాయి. కానీ.. నాడు ఏ ప్రయోజనాలు ఆశించి వైసీపీ మర్రిని త్యాగం చేయాలని పట్టుబట్టింది.? అనే ప్రశ్నకు సమా ధానం లేదు. ఇక, ఆ నాడు.. జగన్ కూడా.. మర్రికి ఎమ్మెల్సీ సహా.. మంత్రి పదవిని కూడా ఆఫర్ చేశారు. నిజానికి చంద్రబాబు వర్మకు మంత్రి పదవి ఇస్తామని చెప్పలేదు. కానీ, ఆనాడు మర్రికి జగన్ మంత్రి పదవి ఇస్తామన్నారు. మరి అధికారంలోకి వచ్చాక ఏం జరిగింది? ఇచ్చారా? అంటే.. నాలుగున్నరేళ్లపాటు మర్రిని ముప్పుతిప్పలు పెట్టారు. చివరకు.. కమ్మ సామాజిక వర్గం ఓట్లు పూర్తిగా డొల్ల అవుతున్నాయని గుర్తించి.. అప్పుడు ఇచ్చారు. సో..నాడు చేసిన విషయాన్ని మరిచిన వైసీపీ ఇప్పుడు టీడీపీకి వంకలు పెడుతుండడమే చిత్రం.

# జగన్ తో దోస్తీ...

# వయా విజయ్ రాహుల్ ప్లాన్

చెన్నై, మే 13, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు బిజెపి పై పల్లెత్తు మాట అనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా స్వరం పెంచుకుంది. దేశ ప్రజలు పొదుపు పాటించాలని ఏడు అప్పీల్స్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. వాటిని జాతీయ మిషన్ గా ప్రకటించారు. అయితే ఇప్పుడు వ్యతిరేకంగా వైసీపీ కామెంట్లు పెడుతోంది. గతంలో కేంద్రం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా శభాష్ అని పొగిడేవారు జగన్. బిజెపి అడగకుండానే మద్దతు తెలిపేవారు. కానీ ఇప్పుడు సడన్ గా రూటు మార్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. హైదరాబాద్ పర్యటనలో ప్రధాని మోదీ పొదుపు మంత్రాన్ని బోధిస్తే.. దానిని తప్పు పడుతూ మాట్లాడారు పేర్ని నాని. ప్రధాని స్థాయి నేతను చులకన చేస్తూ మాట్లాడారు.తమిళనాడులో విజయ్ గెలుపుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన చేంజ్ కనిపిస్తోంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన క్రమంలో సాక్షి మీడియా చూపించిన ప్రత్యేక ఆసక్తి ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. విజయ్ గెలుపును ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించింది సాక్షి. అంతటితో ఆగకుండా ఆయనకు రాహుల్ గాంధీతో ఉన్న పాత స్నేహాన్ని హైలైట్ చేస్తోంది. అయితే రాహుల్ ను ఎత్తిచూపడం ద్వారా.. ఏపీలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు దిశగా జగన్ ఆలోచన చేస్తున్నారా అనేది ఒక అనుమానం. ఏపీలో జవసత్వాలు లేకుండా ఉంది కాంగ్రెస్ పార్టీ. అయినా సరే ఆ పార్టీకి ఓటు బ్యాంకు ఉంది. మళ్లీ జగన్ రూపంలో పొత్తు పెట్టుకుంటే క్యాడర్ ఉత్సాహంతో పనిచేసి.. ఐదు నుంచి 10% ఓటర్లు యాక్టివ్ అవుతారు. సంప్రదాయ ఓటు బ్యాంకుగా ఉన్న చాలా వర్గాలు తిరిగి యాక్టివ్ అవుతాయి. విజయ్, రాహుల్ గాంధీ మధ్య ఉన్న బంధాన్ని సాక్షి విపరీతంగా ప్రచారం చేయడం చూస్తుంటే.. ఏపీలో ఏదో పొత్తుల వ్యూహం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్నేళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలను పరిశీలిస్తే.. నేరుగా బిజెపి పై కానీ.. ఎన్డీఏ ప్రభుత్వం పై కాని విమర్శించిన దాఖలాలు లేవు. కానీ ఇప్పుడు నేరుగా ప్రధానిని టార్గెట్ చేయడం ద్వారా చూస్తుంటే మాత్రం ఏదో ఒక అనుమానం వ్యక్తం అవుతుంది. పైగా ఏపీ రాజకీయాలపై ఎక్కువగా దృష్టి పెట్టే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. జాతీయస్థాయి విధానాలపై బిజెపిపై విమర్శలు చేయడం చూస్తుంటే మాత్రం పక్క వ్యూహం అన్నట్టు అర్థమవుతోంది. ఇక ముసుగులో గుద్దులాట వద్దు అన్నట్టు ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా జగన్ అభ్యంతరాలు తెలుపుతూ ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.. ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీ వ్యక్తిగత ప్రయాణాలపై కూడా వైసిపి నేతలు మాట్లాడుతున్నారంటే.. బిజెపితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవడం లేదని.. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు ఒకమార్గమనివిశ్లేషకులుఅభిప్రాయ పడుతున్నారు.

# బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు

కోల్ కత్తా, మే 13, బెంగాల్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపి ఏం చేస్తుందనే ప్రశ్నకు తొలి సమాధానం చెప్పేశాడు బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి. తన రాజకీయ గురువు మమతా బెనర్జీకి ఇప్పటికే షాక్ ల మీద షాక్ లు ఇచ్చిన సువేందు అధికారి.. తాజాగా మరో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేసాడు.ఇప్పటికే ఎమ్మెల్యేగా ఓడిపోయి మమత దీనంగా ఇంట్లో కూర్చుని ఉన్నారు. భవిష్యత్తును తలుచుకుంటూ భయభయంగా గడుపుతున్నారు. ఇప్పటికే చాలామంది టీఎంసీ నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. కాకపోతే అధిష్టానం నుంచి ఇంతవరకు గ్రీన్ సిగ్నల్ రాలేదు. 15 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న టీఎంసీ.. కార్యకర్తలను కాపాడుకోవడం ఇకపై కష్టమేమో. ఎందుకంటే అధికారాన్ని కోల్పోయిన మరుక్షణమే టీఎంసీ నేతలు కండువాను మార్చడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే బిజెపి అంత ఈజీగా వారిని పార్టీలోకి తీసుకొని అవకాశం కనిపించడం లేదు.వెస్ట్ బెంగాల్లో తొలిసారి గవర్నమెంట్ ని ఏర్పాటు చేసిన బిజెపి.. తన మార్క్ ను చూపించేందుకు సిద్ధమవుతోంది. తొలి క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానమైనది బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం.. దీనికి సంబంధించి భారత సెక్యూరిటీ ఫోర్స్ కు అవసరమైన భూమిని బదిలీ చేయడానికి బెంగాల్ ప్రభుత్వం ఓకే చెప్పింది.. సరిహద్దుల్లో భద్రత.. బంగ్లాదేశ్ ప్రాంతం నుంచి చొరబాట్లను అడ్డుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. భూమి బదిలీ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన మొదలు పెడుతున్నారు. 45 రోజుల్లోనే ఇది పూర్తి చేస్తారు.భూమి బదిలీ జరిగిన వెంటనే భారత సెక్యూరిటీ ఫోర్స్ రంగంలోకి దిగుతుంది. వెంటనే ఫెన్సింగ్ నిర్మాణం ప్రారంభిస్తుంది. దీనివల్ల అక్రమ చొర బాట్లు ఆగిపోతాయని బెంగాల్ ప్రభుత్వం భావిస్తోంది. బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బంగ్లాదేశ్ విమర్శించింది. భూ కేటాయింపును బంగ్లాదేశ్ తీవ్రంగా తప్పు పట్టింది. ముళ్ళ తీగలకు భయపడేది లేదని స్పష్టం చేసింది. భద్రత విషయంలో భారత్ మానవత దృక్పథంతో ఆలోచించాలని సూచించింది. అయితే భారత్ అంతర్గత రాజకీయాలలో తాము వేలు పెట్టబోమని.. కేంద్రంతో సంబంధాలే తమకు ముఖ్యమని బంగ్లాదేశ్ ప్రకటించింది.. మరోవైపు చొరబాట్లను మాత్రమే తాము అడ్డుకుంటామని ఇప్పటికే కేంద్రం పదేపదే స్పష్టం చేసింది.

# హస్తం పార్టీలో మోడీ చిచ్చు

హైదరాబాద్, మే 13, మూడోసారి దేశ ప్రధానిగా అధికారం చేపట్టిన తరువాత తొలిసారి హైదరాద్ పర్యటనకలో మోదీ వ్యవహరించిన తీరు తెలంగాణ పొలిటికల్ సర్కిల్ లో పెను దుమారం రేపుతోంది. హైదరాబాద్ లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మోదీ, అదే సభలో మోదీ ప్రక్కనే కూర్చున్న రేవంత్ రెడ్డితో జోకులు, నవ్వులూ చర్చనీయాంశంగా మారాయి. ఒకరినొకరు నవ్వుతూ పలుకరించుకున్న విధానం, పొలిటికల్ షెటర్లతో రేవంత్ ను మోదీ నవ్వించిన తీరు చూస్తున్నవారంతా ఆశ్చర్యపోయారు.రేవంత్ తో ప్రధాని మోదీ ఇంత సన్నిహితంగా మాట్లాడుతున్నారేంటి, ఓ ప్రధాన ప్రతిపక్ష పార్టీ సీఎంతో ఈ పంచ్ లు, నవ్వులేంటంటూ కమలం నేతలు సైతం షాకయ్యారట. మోదీ ఏం చేసినా ఓ లెక్కుంటుంది. అంత తమాషాగా ఏదోకటి మాట్లాడే వ్యక్తి కాదు నరేంద్రమోదీ. ఆచితూచి రాజకీయ విమర్శలు, వ్యూహాత్మక సంభాషణలతో ప్రత్యర్థులను కట్టిపడేయడంలో పొలిటికల్ మాస్టర్ నరేంద్ర మోదీ. అంతలా గంభీరంగా ఉండే మోదీ తాజా హైదరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితో సరదాగా మాట్లడుతూ సీఎంను దగ్గర చేసుకునే ప్రయత్నం చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గుజరాత్‌కు ఇచ్చిన నిధులు తెలంగాణకు సైతం ఇవ్వాలంటూ వేదికపై మోదీని రేవంత్ రెడ్డి కోరితే, గుజరాత్ కు మించిన అభివృద్ధి కావాలంటే మాతో చేతులు కలపాలంటూ రేవంత్ ను ఆహ్వానించడం, మోదీ ఆఫర్ కు చేతులు జోడించి సీఎం రేవంత్ నవ్వుతున్న విధానం తెలంగాణ పొలిటికల్ సర్కిల్ లో హీట్ పుట్టిస్తున్నాయి.తెలంగాణలో ఇప్పుడున్న ప్రధాన పార్టీలలో మాస్ ఇమేజ్ ఉన్న నాయకులలో ముందు వరుసలో ఉన్నది సీఎం రేవంత్ రెడ్డి. రెండుసార్లు బీఆర్ఎస్ తిరుగులేని అధికారాన్ని సైతం తన మాస్ ఇమేజ్ తో దెబ్బకొట్టి, కాంగ్రెస్ లో చేరిన అతి తక్కువ కాలంలోనే సీఎం పదవి చేపట్టిన మాస్ పొలిటీషియన్ రేవంత్ రెడ్డి. కానీ ఇలా ఓ మాస్ ఇమేజ్ ఉన్న లీడర్ బీజేపీ లో లేరనే చెప్పొచ్చు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , ఈటెల ఇలా వీరితో బీజేపి ఇప్పటికే చేసిన ప్రయోగాలు అంతగా ఫలించలేదు. ఇన్నాళ్లు బీజేపీలో కాస్త మాస్ ఇమేజ్ ఉన్న బండి సంజయ్ ఇప్పుడు కొడుకు కేసుతో చిక్కుల్లో పడ్డారు. నేతల మధ్య ఈగోలే తెలంగాణలో కమలం కొంపముంచుతున్నాయనే అపవాదు ఉండనే ఉంది.ప్రత్యర్థి పార్టీలో ఉన్న మాస్ నేతపై మోదీ కన్నేశారనే టాక్ వినిపిస్తోంది. వెస్ట్ బెంగాల్ లో అసాధ్యమనుకున్న బీజేపి గెలుపును సుసాధ్యం చేసి చూపించారు నరేంద్ర మోదీ. బీజేపి నెక్స్ట్ టార్గెట్ తెలంగాణలో అధికారం చేపట్టడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనైనా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకపోతే , క్యాడర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. ఇప్పటికే ఇంకా ఎన్నాళ్లు వేరే పెళ్లికి మన డ్యాన్సులంటూ ఒకప్పటి సొంత పార్టీ నేతలే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. రేవంత్ ను ఇప్పటి నుండే దగ్గర చేసుకుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలతో రేవంత్ కు ప్రాధాన్యత తగ్గితే, అక్కడ లెక్కలు తేడా వస్తే కమలం గూటికి లాగేయొచ్చనే ఆలోచనలో మోదీ ఉన్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అందుకేనేమో రేవంత్ రెడ్డితో మోదీ ఈ సాన్నిహిత్యం అంటున్నారు పొలిటికల్ విశ్లేషకులు.ఇప్పుడున్న పరిస్థితిలో రేవంత్ కాంగ్రెస్ పార్టీని వీడరు. సీఎం పదవి వదులుకోరు. కానీ భవిష్యత్ లో కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైతే, తన కుర్చీకే ఎర్త్ పెట్టే పరిస్థితులు వస్తే, రేవంత్ కు ఉన్న సెకండ్ ఆప్షన్ బీజేపీ అనే ఆలోచనలో రేవంత్ ఉన్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాతో కలసి రండి రేవంత్ అంటూ మోదీ అన్నప్పుడు రేవంత్ నవ్వులు, స్పందించిన తీరు రేవంత్ కు సైతం మోదీపై ఉన్న అభిమానం బహిర్గతం చేస్తున్నాయి.తెలంగాణ కాంగ్రెస్ అంటే గ్రూపు రాజకీయాలకు పెట్టని కోట అనే అభిప్రాయలు ఉండనే ఉన్నాయి. సీనియర్లు, జూనియర్లు, సీఎం వర్గం, మరో వర్గం అంటూ వర్గాల కుమ్ములాటలు ఆరని చిచ్చులా నిత్యం రగులుతూనే ఉంటాయి. అయితే తాజాగా రేవంత్ రెడ్డిపై మోదీ చేసిన వ్యాఖ్యలు. మాతో కలిసి రమ్మంటూ, దగ్గరైన తీరు తెంగాణ కాంగ్రెస్ లో గుబులు పుట్టిస్తున్నాయి. మాస్ లీడర్ ఇమేజ్ ఉన్న రేవంత్ ను మోదీ లాగేస్తే మా పరిస్థితేంటనే అభద్రత కాంగ్రెస్ లో నెలకొనేందుకే మోదీ ఇలా మాట్లాడారనే వారు లేకపోలేదు. కావాలనే కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాల పెట్రోల్ లో మోదీ అగ్గి పెట్టారనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే రేవంత్ కు మోదీ కావాలనే దగ్గరైయ్యారనేవారు లేకపో లేదు.ఇదే అవకాశంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేక వర్గం మోదీ, రేవంత్ సాన్నిహిత్యాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఎదుట తమకు అనుకూలంగా వాడుకోవడం ద్వారా రేవంత్ ను టార్గెట్ చేస్తారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తానికి ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న సమేతను తాజాగా హైదరాబాద్ పర్యటనలో నిజం చేశారు మోదీ. సీఎం రేవంత్ ను నవ్వుతూ దగ్గర చేసుకోవడం ద్వారా అటు బీజేపీకి ఊపు, ఇటు కాంగ్రెస్ లో గుబులు పుట్టించారు.

# లోక్ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

హైదరాబాద్ నీట్ పరీక్షను రద్దు చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ బి ఆర్ ఎస్ వి శ్రేణులు లోక్ భవన్ ను ముట్టడించాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఖైరతాబాద్ చౌరస్తా నుండి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ వి శ్రేణులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో లోక్ భవన్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు బి ఆర్ ఎస్ వి కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా లోక్ భవన్ గేట్ ఎక్కడానికి బి ఆర్ ఎస్ శ్రేణులు ప్రయత్నించగా అడ్డుకున్న ఏసీపీ మురళీ కృష్ణ చేతికి స్వల్ప గాయం అయ్యింది.

# నవాబ్ పేటలో మంత్రి పొన్నం పర్యటన



కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురు మామిడి మండలం నవాబ్ పేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు అలసత్వం వద్దని హెచ్చరించారు. ధాన్యం భారీగా వస్తుండడంతో గన్ని బ్యాగ్స్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ప్రతి ఐకేపీ కేంద్రానికి కాంట పూర్తయిన ధాన్యం సంచులు లారీల్లో మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకోవాలి. ఆకస్మిక వర్షం వస్తె ధాన్యం తడవకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకోవాలి. ధాన్యం రవాణా తరలింపుకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా ఎంవిఐ అధికారిని నియమించాం. ఎండల్లో హమాలీ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐకేపీ కేంద్రాల్లో పంచాయతీ సెక్రటరీ, ఏఈవో, గ్రామ ధాన్యం కొనుగోలు కమిటీ సమన్వయం చేసుకుంటు కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి అని ఆదేశించారు.

# సోషల్ మీడియాలో విజయ్ రికార్డ్



చెన్నై, మే 13, రాజకీయంగా ఎలా ఉన్నా సరే.. తమిళనాడు విజయ్ కి సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన ముఖ్యమంత్రి పాపులారిటీ ఉంటుంది.అతనికి బలమైన అభిమానులు ఉన్నారు.అతడు రాజకీయాలకు రాకముందే ఒక అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేశాడు.దానిద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహించారు.ఆ తర్వాత ఆ అభిమాన సంఘం పేరుతో విజయ్ తండ్రి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తే ఒప్పుకోలేదు. చివరికి తన తండ్రి మీదనే విజయ్ పోలీస్ కేసు పెట్టాడు. ఆ తర్వాత కొద్ది రోజులపాటు విజయ్, ఆయన తండ్రి మాట్లాడుకోలేదు. ఆ సమయంలో విజయ్ తల్లి మధ్యవర్తి పాత్ర పోషించారుతమిళనాడు ముఖ్యమంత్రిగా స్వీకారం చేసిన తర్వాత విజయ్ గురించి స్థానిక మీడియా మాత్రమే కాదు నేషనల్ మీడియా కూడా విపరీతంగా ప్రయత్నిస్తోంది. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి సంబంధించిన లైవ్ ను దేశంలో ఉన్న అన్ని జాతీయ మీడియా సంస్థలు టెలికాస్ట్ చేశాయి. ఆ టెలికాస్ట్ సోషల్ మీడియాలో సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. విపరీతమైన వ్యూస్ లభించడంతో విజయ్ నేషనల్ సెలబ్రిటీ అయిపోయాడు. రాజకీయాలలో ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయబడలేదు. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఆ సమయంలో వారిద్దరు ఒకరిని ఒకరు బ్రదర్ అంటూ సంభోదించారు.విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనకు సంబంధించిన డైలీ అప్‌డేట్‌లు తెలుసుకోవడానికి అభిమానులు విపరీతమైన ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ చెల్లింపు తమిళనాడు సీఎంఓ పేజీకి గతంలో 4.4 లక్షల మంది ఫాలోవర్లు మాత్రమే ఉండేవారు. సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 48 గంటల్లోనే ఆ పేజీ రికార్డు స్థాయిలో ఫాలోవర్లు పెరిగాయి. ఇప్పుడు ఆ సంఖ్య అంతకుమించి అనే స్థాయికి చేరుకుంది. దాదాపు పది లక్షల మంది కొత్త యూజర్లు యాడ్ అయ్యారు.ఎక్స్ పేజీకి మిలియన్ యూజర్లు యాడ్ అయ్యారు. దీనితో ఆ సంఖ్య రెండు మిలియన్లను దాటేసింది.విజయ్ కి ఉన్న అపారమైన అభిమాన గణానికి ఇది ఒక నిదర్శనం అని రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు.విజయ్ ప్రమాణ స్వీకార సమయంలో మాట్లాడిన మాటలు చాలా హుందాగా ఉన్నాయి.తమిళ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ప్రతి సందర్భంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి అనే అహాన్ని విజయ్ చూపించలేదు. ప్రభుత్వం ఎలా పనిచేస్తుంది.. ఎలా పని చేస్తుందనే విషయాలపై స్పష్టత ఇచ్చారు. విజయ్ తమిళనాడు రాజకీయాలలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రజలకు సంకేతాలు ఇచ్చారు

# పొదుపు చేస్తే.. అమెరికాను దాటేయచ్చు

ముంబై, మే 13, మన ఇంట్లో బియ్యం, పప్పులు మాత్రమే ఉన్నాయి. అవి వండుకోవడానికి నూనె, ఇతర పదార్థాలు కావాలి. అవి కావాలంటే కొనుగోలు చేయాలి. ఒక స్థాయి వరకు కొనుగోలు చేయవచ్చు. వాడకం స్థాయి దాటిపోతే బియ్యం, పప్పులలో కొంతమేర అమ్ముకొని వాటిని కొనుగోలు చేయాలి. ఇలా అమ్ముకుంటూ పోతే తినడానికి బియ్యం, పప్పులు మిగలవు. ఇప్పుడు అర్థమైంది కదా.. నరేంద్ర మోడీ భాగ్యనగరంలో పర్యటనకు వచ్చినప్పుడు ఎందుకు బంగారం కొనుగోలు చేయవద్దని చెప్పారో..ప్రధాని మాటలను నెగిటివ్ కోణంలో చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మన దేశానికి సంబంధించి దిగుమతులు ప్రతి ఏడాది పెరిగిపోతున్నాయి. దీనివల్ల విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తోంది. భారత ఆర్థిక శాఖ నివేదిక ప్రకారం మన దేశం ప్రతి ఏడాది 900 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నది. గత ఏడాది ఇంధనం, బంగారం, వంట నూనెలు, ఎరువుల కోసం ఏకంగా 23 లక్షల కోట్లను ఖర్చు పెట్టింది. మన దేశానికి సంబంధించి దిగుమతుల బిల్లు ఏకంగా 74 లక్షల కోట్ల వరకు ఉంటుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక మనం ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా ఉన్న దేశంగా కొనసాగుతున్నాం. మన దేశ జనాభాకు.. ఉన్న నిలువలను కాస్త అంచనా వేసుకుంటే తొమ్మిది నుంచి 11 నెలల వరకే సరిపోతాయి. ఒకవేళ అవి గనక కరిగిపోతే ఆర్థిక సంక్షోభానికి దారి తీయవచ్చు. అందువల్లే దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ తరహాలో సూచనలు చేశారు.మన దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు 728 బిలియన్ డాలర్లు గా ఉన్నాయి. ఇది ఇరాన్ మీద అమెరికా యుద్ధం మొదలు పెట్టక ముందు. దీనిని మన కరెన్సీలో కనుక చెప్పగలిగితే 69.4 లక్షల కోట్లు. కేవలం రెండు నెలల్లోనే యుద్ధం వల్ల ఫారెక్స్ నిల్వలు 690.69 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ముఖ్యంగా దిగుమతుల బిల్లు 775 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇందులో ముడి చమురు, బంగారం, ఔషధాలు, సెమీ కండక్టర్లు, ఇతర ఉత్పత్తులు ఉన్నాయి. అయితే ఇందులో ఎరువులు, వంట నూనెలు, బంగారం బిల్లు అధికంగా ఉండడం విశేషం. దిగుమతుల మీద విపరీతంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ఫారెక్స్ నిలువలు ఘోరంగా కరిగిపోతున్నాయి. దీనికి తోడు డాలర్ విలువ మరింత పెరిగిపోతోంది. రూపాయి విలువ తగ్గిపోతుంది. దీనివల్ల ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్లు రావడం లేదు.

ఫలితంగా దేశం లో ఆర్థికంగా అత్యవసర పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. అందువల్లే నరేంద్ర మోడీ ఈ మాటలు చెప్పారు. దీన్ని ప్రతిపక్షాలు వేరే విధంగా అన్వయించుకున్నప్పటికీ.. అసలు విషయం మాత్రం ఇదే.

విదేశీ మారక ద్రవ్య నిలువలు అధికంగా ఉంటే.. మనం అమెరికాను కూడా సులభంగా దాటిపోవచ్చు. దానికి కావాల్సింది మనలో పొదుపు మాత్రమే. దానిని కొనసాగిస్తే ఇక తిరుగుండదు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



హైదరాబాద్ మాదాపూర్ శ్రీ చైతన్య కళాశాలలో ఓ విద్యార్థిని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అయ్యప్ప సొసైటీలోని సరస్వతి క్యాంపస్ లో ఇంటర్ ఫస్టియర్ పూర్తిచేసుకున్న పూజా రెడ్డి ఎగ్జామ్స్ ఒత్తిడి తట్టుకోలేక తన రూమ్ లో ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు తండ్రి ఫిర్యాదు తో మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపిసి చదువుతోంది. నిన్న రాత్రి హాస్టల్లోని మూడో అంతస్తు గది నెంబర్ 305లో సీలింగ్ ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. నల్గొండ జిల్లాకు చెందిన పూజ రెడ్డి ఇక్కడే ఉంటూ శ్రీ చైతన్య కాలేజీ లో చదుకుంటుంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 389 మార్కులు రావడంతో డిప్రెషన్ కు లోనైంది. తన ఇంటి నుండి రెండు రోజులు క్రితం శ్రీ చైతన్య హాస్టల్ కు వచ్చింది. పోస్ట్ మార్టమ్ నిమిత్తం మృత దేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.

# ఎన్నికలపై సర్కార్ మీన మేషాలు

హైదరాబాద్, మే 13, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) పాలకవర్గం పదవీకాలం ముగిసి మూడు నెలలు గడిచిపోయాయి. ఫిబ్రవరి రెండో వారంతోనే బల్దియా కౌన్సిల్ గడువు తీరిపోయింది. ఈలోపు జీహెచ్ఎంసీని రాష్ట్రప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లుగా విభజించింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎం సీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)గా విభజించింది.మూడు కార్పొరేషన్లకూ కమిషనర్లను సైతం నియమించింది. సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు విడిపోయినప్పటికీ, మొత్తంగా చూస్తే ఆ మూడు జీహెచ్ఎంసీలో భాగమే. గతంలో ఉన్న 150 డివిజన్లను, సర్కార్ ఏకంగా 300కు పెంచింది. వాటిని నిష్పత్తి విధానంలో మూడు కార్పొరేషన్లకు పంచింది. రాష్ట్ర జనాభాలో 25% జనాభా ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలోనే ఉంటుంది. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో సింహభాగం ఆదాయం ఇక్కడి నుంచే వస్తుంది.ఇంత ప్రతిష్ఠాత్మకమైన చోట్ల బల్దియా ఎన్నికలు ఆలస్యం కావడం విమర్శలకు తావిస్తున్నది. ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళితే ప్రతికూల ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతున్నదా? లేక ఏదైనా ప్రత్యేక వ్యూహంతోనే తాత్సారం చేస్తోందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో ప్రస్తు తం డివిజన్లలో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తున్నది. వారు సామాన్యుల సమస్యలను, అభివృద్ధి పనులను గాలికొదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అయినప్పటికీ, రాష్ట్రప్రభుత్వం నుంచి ఎలాంటి కదలిక కనిపించడం లేదు. మూడు కార్పొరేషన్ల విస్తీర్ణం ప్రస్తుతం 2,053 చదరపు కిలోమీటర్ల మేర ఉంది. ఇంత భారీ విస్తీర్ణం ఉన్న నగరంలో ప్రజలు ఎన్నుకున్న పాలకులు (కార్పొరేటర్లు) లేకుండా అభివృద్ధి సాధ్యం కా దని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రోడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి పనులు పాలకుల పర్యవేక్షణ లేక గాడితప్పాయని చెబుతున్నారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు తిరుగు లేని బలంగా ఉన్నదనేది అందరూ ఒప్పుకునేదే. అందుకు ఇక్కడ ఎమ్మెల్యేల సంఖ్యాబలమే అందుకు నిదర్శనం. అర్బన్ ఓటర్ల విషయానికి వస్తే, బీజేపీ వైపే అనుకూలమైన పవనాలు వీస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. మొదటి నుంచీ అర్బన్ ఓటర్లలో బీజేపీకి పట్టు ఉండటం, కోర్ అర్బన్ ఏరియాల్లో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలూ ఉండటం ఆ పార్టీకి కలిసొచ్చే అంశమని చెప్పవచ్చు.ఎంపీల విషయానికొస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బలం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కే అత్యధిక స్థానాలు దక్కాయిఅయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించడం లేదనే ప్రశ్న తలెత్తుతున్నది. మూడు పార్టీలకు సమానమైన బలం ఉన్నప్పుడు, సాధారణంగా అధికార పార్టీకి మరింత అనుకూలం ఉంటుంది కనుక.. త్వరగా ఎన్నికలు నిర్వహిస్తే, సానుకూల ఫలితాలే వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం నగరంలో ప్రత్యేక అధికారుల పాలనలోనే సాగుతున్నది. స్థానిక సమస్యల పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఉంటేనే క్షేత్రస్థా యిలో సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అభిప్రాయపడుతున్నారు. మూడు కార్పొరేషన్ల పరిధిలో ఎమ్మెల్యేల సంఖ్య 18 నుంచి 27 మందికి పెరిగే అవకా శం ఉంది.అయినప్పటికీ, కార్పొరేటర్లు లేకపోవడంతో పాలన, అభివృద్ధి పనులపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. పాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 150 డివిజన్లు డీలిమిటేషన్‌తో 243 డివిజన్లయ్యాయి. విలీన మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల పరిధిలో మరో 57 డివిజన్లు ఏర్పాటయ్యాయి. అలా డివిజన్ల సంఖ్య 300కి పెరిగింది.ముంబైలో గతంలో అమలు చేసిన ఎన్నికల వ్యూహా న్ని హైదరాబాద్‌లోనూ అమలు చేసే అవకాశం ఉందని ప్రచారం సాగుతున్నది. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) పరిధిలో 2017 తర్వాత, ఇటీవల బల్దియా ఎన్నికలు జరిగాయి. సుదీర్ఘకాలం తర్వాత, తాజాగా బల్దియా కౌన్సిల్ కొలువదీరింది. దీంతో ఏళ్లపాటు అక్కడ ప్రత్యేక అధికారుల పాలన సాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డివిజన్ల విభజన, జనాభా సమతుల్యత వంటి సంస్కరణలు చేపట్టాయి.దీనివల్ల రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ రాజకీయపరమైన ప్రయోజనాలు పొందా యి. ఇప్పుడు హైదరాబాద్ విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు అదే మార్గంలో వెళ్లే సంకేతాలు కనిపిస్తున్నాయి. డివిజన్ల సంఖ్య పెంచడం, ఇతర సంస్కరణలు చేపట్టడ చూస్తుంటే, అది బీఎంసీ మాడల్‌లో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడం పరిణమించింది. ప్రత్యేకాధికారులు సమస్యలను సమర్థంగా పరిష్కరించలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా కొం దరు నాయకులు నగరవాసుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా మేల్కొని ఎన్నికలను త్వరగా నిర్వహించి, పాలనను పట్టాలెక్కించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా నష్టపోయే ప్రమా దం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నగరవాసుల్లో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరుకోకముందే, బల్దియా ఎన్నికల దిశగా అడుగులు వేయాలని సూచిస్తున్నారు.వాస్తవానికి నగరవాసులు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదిస్తుంటా రు. అసలు.. ప్రజాప్రతినిధులే లేకపోతే, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి.. ఏ అధికారిని సంప్రదించాలి..

తమ సమస్యలకు ఎలా పరిష్కారం లభిస్తుందని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయడం వెనుక రాజకీయ లెక్క లు ఉన్నట్లు కనిపిస్తున్నది.డివిజన్ల విభజన, కొత్త ప్రాంతాల కూర్పు వంటి అంశాలను సాకుగా చూపి కాలయాపన చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఓటమి భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తోందని మండిపడుతున్నాయి.

డివిజన్లు పెంచడం, జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా కొన్ని ప్రాంతాలను చేర్చడం, బల్దియాను మూడు కార్పొరేషన్లుగా విభజించడమంతా వ్యూహాత్మక ఆలస్యమేనని ఘంటాపథంగా చెబుతున్నాయి.

# తెలంగాణలో ఎన్డీయే కూటమి

హైదరాబాద్, మే 13, తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు కానుందా అంటే అవును అని జవాబు వస్తోంది. ఇప్పటివరకు చూస్తే అక్కడ మూడు ప్రధాన పార్టీలు రాజకీయం చేస్తూ వస్తున్నాయి. ఒక ప్రధాన పార్టీగా అధికారంలో కాంగ్రెస్ ఉంది, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉంది. అయితే మూడో పక్షంగా వెనకన బీజేపీ కనిపిస్తోంది. బీజేపీకి పశ్చిమబెంగాల్ తర్వాత తెలంగాణ మీద ఒక్కసారిగా ఆశలు అధికమవుతున్నాయి. దాంతో 2028 లో జరిగే ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండాను ఎగరవేయాలని బిజెపి కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్ లో కొత్త ప్రభుత్వాన్ని బీజేపీ స్థాపించిన తర్వాత నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో ల్యాండ్ అయ్యారు. ఆయన తెలంగాణాకు వస్తూనే తన వ్యూహాలను అమలులో తెచ్చినట్లుగా చెబుతున్నారు. బీజేపీకి ఆంధ్రాలో ఎన్డీఏ మిత్రులుగా ఉన్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లని వారి ఇళ్లలోనే మోడీ వచ్చి కలిశారు. వాళ్లతో చాలా సేపు చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలలో వర్తమాన రాజకీయ విషయాలు చాలానే వచ్చేయని అంతా అనుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నద్దే బీజేపీ పెద్దల లక్ష్యంగా కనిపిస్తోంది ఇక దానికి ముందు అంటే కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది అని అంటున్నారు. అంటే ఇది లిట్మస్ టెస్ట్ లాంటిది అన్న మాట. మూడు పార్టీలకు జనాదరణ ఎలా ఉంది అన్నది ఈ ఎన్నికల్లో తెలుస్తుంది అని భావిస్తున్నారు. ఆంధ్ర పార్టీలుగా ముద్రపడ్డ జనసేన టిడిపిలను జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనాలు కనుక ఆదరిస్తే ఖచ్చితంగా 2028 నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి పోటీకి తయారుగా ఉంటుంది అని అంటున్నారు. ఇక చూస్తే ఇప్పటివరకు తెలంగాణ బిజెపి నేతలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన పార్టీ పెద్దలు ఇప్పుడు స్వయంగా తామే అన్నీ పర్యవేక్షించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే తెలంగాణ బిజెపి నేతలు పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయలేకపోతున్నారు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్టుగా చెబుతున్నారుతెలంగాణాలో ఎవరితోనూ పొత్తులు వద్దు తామే సొంతంగా అధికారులను బిజెపిని తెస్తామని చెప్పిన కాషాయం నేతలు తలోదిక్కుగా విడిపోయి వర్గ పోరుని పెంచి పోషిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే చర్యలకు దిగటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నాళ్లు గడిచిన బిజెపి ప్రతిపక్షంలోనే వెనక సీట్ లోనే ఉంటుంది అని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. దాంతో గేర్ మార్చి స్పీడ్ పెంచాలని స్వయంగా నరేంద్ర మోడీ నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీని జనసేనను కలుపుకుంటే తెలంగాణ అంతటా క్షేత్రస్థాయిలో బిజెపికి అవసరమైన బలం సమకూరుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని బీఆర్ఎస్ ని గట్టిగా ఢీ కొట్టి తాము అధికారంలో వచ్చేందుకు వీలు అవుతుందని బీజేపీ పెద్దలు నమ్మకంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ పెద్దలు టీడీపీతో పొత్తుల విషయంలో తెలంగాణ బిజెపి నేతల సూచనలు కాని వాళ్ళ అభ్యంతరాలను కానీ పట్టించుకునే అవకాశాలు ఏమాత్రం కనిపించట్లేదు. చంద్రబాబుతో పొత్తు వద్దు అని తెలంగాణ బిజెపి నేతలు గతంలో చెప్పి ఉన్నా కానీ ఇప్పుడు ఆ పరిస్థితి అయితే లేదు. కేంద్ర బీజేపీ నేతలు చంద్రబాబుతోనూ పవన్ తోనూ పొత్తుకు కుదిరించే పనిలో ఉన్నారని అంటున్నారు. దాంతో తెలంగాణలోనూ ఎన్డీఏ కూటమి రాబోయే ఎన్నికలకు సంసిద్ధమైన సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది దీంతో తెలంగాణ రాజకీయంలో పెను మార్పులు సంభవిస్తాయని అంతా అంటున్నారు.

# హైదరాబాద్ బెటర్

## వైరల్ గా మారిన బెంగళూర్ టెకీ కామెంట్స్

హైదరాబాద్, మే 13, సాఫ్ట్‌వేర్ హబ్‌లుగా పేరుగాంచిన హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య పోలిక ఈనాటిది కాదు. ఐటీ కంపెనీలు, జీవన ప్రమాణాలు, వాతావరణం.. ఇలా ప్రతి విషయంలోనూ ఈ రెండు నగరాల మధ్య పోటీ ఉంటుంది. అయితే తాజాగా ట్రాఫిక్ విషయంలో ఈ రెండు నగరాల మధ్య జరిగిన ఒక ఆసక్తికర చర్చ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్ రోడ్ల మౌలిక సదుపాయాలను చూసి ఓ బెంగళూరు వ్యక్తి ఆశ్చర్యపోతూ పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. ఆర్చీ సేన్‌గుప్తా అనే వ్యక్తి ఎక్స్ వేదికగా తన అనుభవాన్ని పంచుకుంటూ.. “నేను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నాను. ఇక్కడ 12 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 30 నిమిషాల్లో పూర్తి చేశానంటే నా బెంగళూరు మెదడుకు అర్థం కావడం లేదు. ఎందుకంటే బెంగళూరులో 30 నిమిషాలు అంటే కేవలం ఒక కిలోమీటరు ప్రయాణించినట్లే లెక్క. ఇక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిజంగా అద్భుతం” అంటూ రాసుకొచ్చారు.ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే 43,000కు పైగా వ్యూస్, వందలాది కామెంట్లతో నెట్టింట జోరుగా చర్చ నడిచింది. “నేను ఆఫీసు నుండి బయలుదేరినప్పుడు 50 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 45-55 నిమిషాల్లోనే చేరుకుంటాను” అని ఒక హైదరాబాద్ యూజర్ గర్వంగా చెబితే.. “నేను బెంగళూరు నుండి హైదరాబాద్ మారినప్పుడు నా ప్రయాణ సమయం అకస్మాత్తుగా నార్మల్ అయిపోయింది” అని మరొకరు తన అనుభవాన్ని పంచుకున్నారు. 5 కిలోమీటర్లు అంటే అది చాలా పెద్ద దూరం అని నమ్మేలా బెంగళూరు ట్రాఫిక్ మనల్ని మార్చేసింది అంటూ కొందరు వాపోయారు. బెంగళూరులో ప్రజా రవాణా, రోడ్ల ప్రణాళికపై తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అయితే అందరూ హైదరాబాద్‌ను పొగడటంతో ఏకీభవించలేదు. “మీరు ఆదివారం ప్రయాణించి ఉంటారు, వర్షం పడినప్పుడు మా ట్రాఫిక్ చూడండి.. త్వరలోనే మేము కూడా బెంగళూరు స్థాయికి చేరుకుంటాము” అని కొందరు స్థానికులు హెచ్చరించారు.హైదరాబాద్‌లోని విశాలమైన రోడ్లు, వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కింద నిర్మించిన ఫ్లైఓవర్లు, మల్టీ లెవల్ గ్రేడ్ సెపరేటర్లు, అత్యంత వేగవంతమైన ఔటర్ రింగ్ రోడ్ నగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేశాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి బెంగళూరు టెక్కీ చేసిన ఈ పోస్ట్ రెండు నగరాల మౌలిక సదుపాయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మరోసారి ఎత్తిచూపింది. హైదరాబాద్ ప్రణాళికాబద్ధంగా దూసుకుపోతుంటే, బెంగళూరు తన పాత ట్రాఫిక్ కష్టాల నుండి బయటపడటానికి ఇంకా కష్టపడుతూనే ఉంది.

# తెలంగాణలో స్వీపర్ కు 2 లక్షలు..

## ఒక్కో పోస్టుకు 800 మంది దరఖాస్తు

హైదరాబాద్, మే 13, డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, సాఫ్ట్‌వేర్ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి, నెలకు ముప్పై వేల జీతం కోసం నానా తంటాలు పడే కుర్రాళ్లకు ఈ వార్త వింటే గుండె ఆగుతుందేమో. ఈ వార్త విన్న తర్వాత రాష్ట్రంలోని నిరుద్యోగులంతా రెజ్యూమ్ లో స్కిల్స్ వద్ద ‘జావా, పైథాన్’ తీసేసి ‘స్వీపింగ్, క్లీనింగ్’ అని మార్చుకునే పనిలో పడుతారు కావచ్చు. ఏ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కలలో కూడా ఊహించని ఈ వేతనాల మాయాజాలం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ ఒక స్వీపర్ జీతం నెలకు ఎంత ఉంటుంది ప్రభుత్వ రంగ సంస్థనా.. ప్రైవేట్ సెక్టారా.. రెడింటికీ తేడా ఉంటుంది.. ప్రభుత్వ రంగమే అయినా ఎంత ఉంటుంది.. మా అంటే రూ. 10వేలు, ఈ కాలంలో పది వేల పనే లేదు.. సరే.. రూ. 20 నుంచి రూ. 30 వేల వరకు ఒకే.. కానీ ఇక్కడ అంత కాదు ఏకంగా రూ. 2 లక్షలు అంటే ఆశ్చర్యపోవాల్సిందే. మన దేశంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల జీతాల కంటే కూడా ఇవి ఎక్కువగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఇటీవల జరిగిన 16వ ఆర్థిక సంఘం రివ్యూ మీటింగ్‌లో ఈ ఆసక్తికరమైన నిజాలను వెల్లడించారుతెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో భారీ మార్పులు వచ్చాయి. ముఖ్యంగా విద్యుత్ రంగ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో వేతనాలు ఇతర శాఖల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. ఎవరికి ఎంత జీతం? రివ్యూ మీటింగ్‌లో వెల్లడైన వివరాల ప్రకారం.. సుమారు 20-30 ఏళ్ల సర్వీస్ ఉన్న సీనియర్ క్లాస్-4 ఉద్యోగులు (స్వీపర్లు, అటెండర్లు) నెలకు రూ. 2 లక్షల వరకు జీతం అందుకుంటున్నారు. పవర్ యుటిలిటీస్‌లో పనిచేసే చీఫ్ ఇంజినీర్ స్థాయి అధికారుల వేతనం నెలకు ఏకంగా రూ. 7 లక్షల వరకు ఉంది. జీహెచ్ఎంసీ వంటి సంస్థల్లోని రెగ్యులర్ శానిటేషన్ వర్కర్లు కూడా సుమారు రూ. 70,000 నుంచి రూ. లక్ష వరకు సంపాదిస్తున్నారు. ఇంత జీతాలకు కారణం.. ఈ శాఖలో వేతనాలు ఇంత భారీగా ఉండటానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. సాధారణ ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకోసారి పీఆర్సీ అమలు జరుగుతుంటే, విద్యుత్ శాఖలో ప్రతి నాలుగేళ్లకోసారి వేతన సవరణ జరుగుతుంది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జరిగిన వరుస వేతన సవరణలు, డీఏ (అం) పెరుగుదలలు ఈ జీతాలను ఐఏఎస్ అధికారుల వేతనాల కంటే పైకి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సగటు వయస్సు 50 ఏళ్లు ఉండటం వల్ల, సుదీర్ఘ సర్వీసులో వారికి వచ్చిన ఇంక్రిమెంట్లు జీతాలను ఈ స్థాయికి చేర్చాయి. జీతాల పెరుగుదల వల్ల రాష్ట్ర ఖజానాపై ఒత్తిడి పెరుగుతోందని సీఎస్ రామకృష్ణారావు అభిప్రాయపడ్డారు. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు నెలకు జీతాలు, పెన్షన్ల కోసం రూ. 1,500 కోట్లు ఖర్చు అయ్యేది, ప్రస్తుతం అది రూ. 6,000 కోట్లకు చేరింది. గత పదేళ్లలో రాష్ట్రం చేసిన మొత్తం రూ. 15 లక్షల కోట్ల వ్యయంలో దాదాపు రూ. 12 లక్షల కోట్లు కేవలం జీతాలు, పెన్షన్లు, అప్పుల చెల్లింపులకే ఖర్చయ్యాయి. ఇంత భారీ వేతనాలు ఉండడం వల్లే ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన క్రేజ్ పెరిగింది. ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చిన 563 గ్రూప్-1 పోస్టుల కోసం ఒక్కో పోస్టుకు సగటున 799 మంది అభ్యర్థులు పోటీ పడటం దీనికి నిదర్శనం

# హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు ప్రత్యేక సమావేశం

## ఎక్స్ అఫిషియో సభ్యుడిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు జరిగిన ప్రత్యేక సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ అఫిషియో సభ్యుడిగా హాజరైయారు. ఈ సమావేశంలో చైర్మన్ దండి లక్ష్మీ,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. కమిషనర్ మల్లికార్జున్ ము న్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఓటింగ్ నిర్వహించారు. జనరల్ కేటగిరీ లో కో ఆప్షన్ సభ్యులుగా పున్న లావణ్య, భూక్యా సరోజన, మైనార్టీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా మహమ్మద్ హసన్ లాల్ ఎన్నిక అయ్యారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజన,మహమ్మద్ హసన్ లు ప్రమాణ స్వీకారం చేయించారు మున్సిపల్ కమిషన్ మల్లికార్జున్. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజ,మహమ్మద్ హసన్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి సత్కరించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మమాట్లాడుతూ నూతనంగా కొ ఆప్షన్ ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఒకటి ఖాళీగా ఉంది భిన్నాభిప్రాయాలు ఉన్నాయి ఏకాభిప్రాయం కోసం చేస్తున్న కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుల హుస్నాబాద్ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలి. నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోతాం. 20 మంది కౌన్సిలర్ సభ్యులకు ధన్యవాదాలని అన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు...

**- చదువుల తల్లి స్థలం కోసం ఎంపీ అరవింద్ ధర్మదీక్ష**

**- జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి**

రాయికల్ : రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు.చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారిని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగింది. కానీ స్థలం కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు, రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు.

ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డ్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,ఖంఊూ చైర్మన్ ముత్యం రెడ్డి,కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము,తోపారపు సురేష్,పటేల్ రాము,సమల్ల సతీష్,సింగని సతీష్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలు చేయడం లేదని ధాన్యం

## బస్తాలు తగలబెట్టిన రైతులు

నల్గోండ పంట కొనుగోలు చేయడం లేదని రైతులు ధాన్యం బస్తాలు తగలబెట్టారు. నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో వారం రోజుల ముందు కాంటా వేసిన ధాన్యం ఎగుమతి చేయడంలేదని ఆరోపించారు. 2,500 క్వింటాళ్ల ధాన్యం ఉంటే 45 రోజులలో కేవలం 600 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేసారని ఆగ్రహంతో ధాన్యం బస్తాలను తగలబెట్టారు.

# ప్రధాని మోడీ తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పి.. ఆంధ్రాకు పైసలు ఇచ్చిండు

**పాలమూరు-రంగారెడ్డి జాతీయ హోదా పై ఒక్క మాట కూడా మాట్లాడలేదు**

**ప్రధాని మోడీ వస్తే బీఆర్ఎస్ కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లడలేదు**

**నీళ్ల కోసమే పుట్టిన రాష్ట్రం మనది. కానీ గోదావరి లో పావు, కృష్ణాలో అర శాతం నీళ్లు కూడా వాడుకోలేదు**

**బండి సంజయ్ కుమారుడు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలి**

**బాధితురాలి ఫోటోలు బయట పెట్టిన వారిని అరెస్ట్ చేయాలి కవిత**

హైదరాబాద్ బండి సంజయ్ కుమారుడి మీద చాలా గంభీరమైన ఆరోపణలు వచ్చాయి. అలాంటి సందర్భంలో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న వేదిక ను బండి సంజయ్ పంచుకోవటం శోచనీయమని తెలంగాణ రక్షణ సేన నేత కవిత అన్నారు.

కుటుంబ సభ్యులపై అంత గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పుడు బండి సంజయ్ ఆ మీటింగ్ కు వెళ్లాల్సింది కాదు. దాని కారణంగా పెద్ద వాళ్ల పిల్లలు ఏమీ తప్పుచేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తారనే భావన ప్రజల్లోకి వెళ్లింది. ఏ ఆరోపణలు వచ్చిన సరే ముందుగా నిందితులను దేశం దాటించటం బీజేపీకి అలవాటు. అందుకే బండి సంజయ్ కుమారుడు దేశం దాటి వెళ్లకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలి. అప్పుడు మాత్రమే పారదర్శకంగా విచారణ జరుగుతుందని ప్రజలకు విశ్వాసం వస్తుందని అన్నారు.

కొన్ని పార్టీల వాళ్లు ఒక ట్వీట్ వేసి మొత్తం సమస్యను పరిష్కరించినట్లు చేస్తున్నారు. వాళ్లు నేను ఎందుకు స్పందించటం లేదంటూ నానా హంగామా చేస్తున్నారు. కానీ ఒక ఆడపిల్ల అంశం వచ్చినప్పుడు చాలా సంయమనంగా వ్యవహరించాలి. అందులోనూ అమ్మాయి మైనర్ అయినప్పుడు మనం ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ సమాజం మగ పిల్లవాళ్లను క్షమిస్తుంది. కానీ ఆడపిల్లలను మాత్రం క్షమించదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫోటోలు బయటకు వచ్చాయి. దీని కారణంగా ఆ అమ్మాయి జీవితం నష్టపోయే ప్రమాదం ఉంది. వాటిని పోస్ట్ చేసిన ఖాతాలను గుర్తించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. మేము ఎప్పుడైనా సరే ఆడపిల్లల పక్షమే. వారికి అండగా ఉంటూనే ఉంటాం. ప్రధాని మోడీ వచ్చి తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పారు. ఆంధ్రాకు మాత్రం పైసలు ఇచ్చారనిఅన్నారు.

మహిళ బిల్లు మీద కనీసం ఏమీ మాట్లాడలేదు. మహిళ బిల్లులో ఓబీసీ సబ్ కోటా పెట్టాలి. జనగణనలో ఇళ్ల లెక్క అయిపోయింది. ఇక జన గణన ఉంటుంది. అందుకే కచ్చితంగా వాటిలో ఓబీసీ కాలం పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కులం తో పాటు ఉపకులం, సామాజిక స్థితిగతులను పరిగణలోకి తీసుకోవాలి. బీసీ రిజర్వేషన్ల కోసం మేము చేసిన రైల్ రైకో కారణంగా ఇవ్వాళ కోర్టుకు వెళ్తున్నాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం న్యాయబద్ధమైన డిమాండ్ ను మేము చేస్తూనే ఉన్నామని అన్నారు.

కృష్ణా నది 3 వందల కిలోమీటర్లు పారుతున్న సరే మహబూబ్ నగర్ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు మాత్రం జాతీయ హోదా ఇచ్చారు. మనకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి మాట్లాడాలి. ప్రధానికి జాతీయ హోదా కోసం లెటర్ రాయాలి. మనకు జాతీయ హోదా కోసం పట్టుపట్టాలి. పుష్కరాల నాటికి పోలవరం పూర్తి కావాలంటూ కేంద్ర ఇరిగేషన్ మంత్రి వద్దకు చంద్రబాబు వెళ్లారు. మీ గురువు ని చూసైన రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ వద్దకు ఐదుసార్లు ఆయన వెళ్లారు. పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. కానీ మీరు మాత్రం ఒక్కసారి కూడా పాలమూరు ప్రాజెక్ట్ వద్దకు వెళ్లలేదు. రివ్యూ చేయలేదు. మాట్లాడితే నల్లమల్ల పులిని అని చెప్పుకునే మీ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. పవర్ ప్రాజెక్ట్ అయిన శ్రీశైలం లో కూడా 331 టీఎంసీలు వాడుకునేలా ఆంధ్రావాళ్లు వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు.

గోదావరిలో 964 టీఎంసీ ల నీళ్లు వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ మనం 220 టీఎంసీలు మాత్రమే వాడుకున్నాం. దీన్ని బట్టే నీళ్ల విషయంలో ఆంధ్రావాళ్లతో పోల్చుకుంటే మనం ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. ప్రతి ప్రాజెక్ట్ వద్ద మూడు అల్లర్ నేట్ లు పెట్టుకున్నారు. సుంకేశులను బారాజ్ చేసుకున్నారు. చెన్నై కి నీళ్లు అని చెప్పి అక్కడకు వెళ్లే కాలువలను డబుల్ చేసుకున్నారు. శ్రీశైలంలో బురద నీళ్లను కూడా తీసుకునేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకున్నారు. కానీ మనం లక్షా 89 వేల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖర్చు చేశాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారీగా ఖర్చు చేస్తోంది. కానీ గోదావరి లో పావు, కృష్ణాలో 50 శాతం నీళ్లను కూడా మనం వాడుకోలేదు. అందుకే మేము అధికారంలోకి వచ్చాక కచ్చితంగా నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెడుతాం. వాటర్ కమిషన్ ను ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో నీటి నిర్వహణ అంతా వాటర్ కమిషనే చూసుకుంటుంది. సాగు యోగ్యమైన ప్రతి గుంటకు కూడా నీళ్లు ఇస్తాం. ప్రతి మూడు వేల ఎకరాలకు ఒక లష్కర్ ను నియమిస్తాం. మన రాష్ట్రంలో ఉన్న అనేక చిన్న నదులపై ఎక్కడికక్కడ వందేళ్లు బలంగా ఉండే గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసినట్లు కొట్టుకుపోయే చెక్ డ్యామ్ లను కాకుండా పటిష్టమైన చెక్ డ్యామ్ లను నిర్మిస్తాం. కృష్ణా నదిలో 771 టీఎంసీలను ఆంధ్రావాళ్లు వాడుకున్నారు. మనం వాటా మొత్తం వాడుకునేలా ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరముంది. ప్రధాని మోడీ తెలంగాణకు వస్తే బీఆర్ఎస్ కనీసం ఒక్క ప్రశ్న కూడా ఎందుకు అడగలేదు. మన రాష్ట్రాన్నే నీళ్ల కోసం ఏర్పాటు చేసుకున్నాం. దేశంలో 16 రాష్ట్రాల్లో జాతీయ హోదా ప్రాజెక్ట్ లు ఇచ్చినట్లు మనకు కూడా ఇవ్వాలి. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లులను కేంద్రం ఆమోదించేలా చర్యలు చేపట్టాలి. బీసీలకు రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం. ఇందుకోసం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు తిరిగి మా వంతు ప్రయత్నం చేస్తాం. పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్ లు మొదలుపెట్టినప్పుడు మేము సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి లేఖ రాశామని అన్నారు.



ఆ లేఖనే రిట్ పిటిషన్ గా వేసి న్యాయపోరాటం కూడా చేస్తాం. కేంద్ర ఇరిగేషన్ మంత్రి సీఆర్ పాటిల్ ను కలిసి తెలంగాణ ప్రాజెక్ట్ ల కోసం మాట్లాడుతాం. నీట్ పేపర్ లీక్ అవటం బాధాకరం. పది రూపాయల డైపర్ లీక్ అవటం లేదు. నీట్ పేపర్ మాత్రం లీక్ అవుతోంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అయిన మన విద్యార్థులను కేంద్రం బాధపెడుతోంది. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా పేపర్ లీక్ అవటం బాధాకరం. తెలంగాణలో రాజకీయ శూన్యతను ప్రశ్నించేందుకు తెలంగాణ రక్షణ సేన ఏర్పడింది. ఈ నెల 20 నుంచి వచ్చే నెల 20 వరకు జెండా పండుగ నిర్వహిస్తాం. నేను కూడా పలు చోట్ల జెండా పండుగ కార్యక్రమానికి హాజరవుతాను. జెండా పండుగ మా పార్టీ నిర్మాణానికి పునాది. జెండా పండుగ నిర్వహణ ద్వారా పదవులు ఇస్తామని అన్నారు.

## నాచారం పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి





మేడ్చల్ నాచారం పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు మృతి చెందారు. మృతులు మౌలాలి కి చెందిన గణేష్, గంగాధర్ గా గుర్తించారు. వీరు ఇద్దరు డైలీ కూలీ పని చేస్కుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణం కావచ్చని పోలీసుల అనుమానం. కారు లో వున్న వారు పరారీలో వున్నారు. నాచారం పోలీసులు గాలిస్తున్నారు. నాచారం పోలీస్ స్టేషన్ వద్ద న్యాయం చేయాలి అంటు బాధితుల బంధువులు ఆందోళన కు దిగారు.

## సనత్ నగర్ బీఆర్ఎస్ నేతలతో ఎమ్మెల్యే తలసాని భేటి

సికింద్రాబాద్. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ ల సమావేశం ఈ నెల 16 వ తేదీన తెలంగాణ భవన్ లో జరుగుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో నేడు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సవరణ ( సాఎఖీ) కార్యక్రమం సక్రమంగా జరగడం లేదని అన్నారు. అధికారులు ఇంటింటికీ వెళ్ళి సర్వే చేయాల్సి ఉండగా అలా చేయడం లేదన్నారు. ఈ నెల 1 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం మే చివరి వరకు సాగుతుందని, సర్వే విషయంలో అప్రమత్తంగా ఉండాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. జాబితాలో నుండి తొలగింపు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని చెప్పారు. సాఎఖీ కార్యక్రమంలో జరుగుతున్న తప్పిదాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ఉఊఓఅ కమిషనర్ లకు లేఖలను పంపుతున్నట్లు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ నెల 16 వ తేదీన తెలంగాణ భవన్ లో నిర్వహించే 229 మంది ఃఒం ల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. జూన్ 1 నుండి బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిసిన తర్వాత పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటు జరుగుతుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసి వారికి పార్టీ కమిటీలలో చోటు లభిస్తుందని స్పష్టం చేశారు.

## కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య




కోహెడ ఈజీఎస్ పనులు చెరువులు పూడికతీత పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లిన ఎంపీడీవో కృష్ణయ్య.ఎండలు ఎక్కువగా ఉండడం వలన ఉదయం ఆరు గంటలకు పనులకు రావాలని కూలీలతో అన్నారు. పనిచేసిన వారికి వెంటనే కూలి డబ్బులు కూడా ఖాతాలలో పడుతున్నాయని అన్నారు.అదేవిధంగా పని జరుగుతున్న ప్రదేశంలో తప్పనిసరిగా వాటర్, సేడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.ప్రతి జిపి నుండి 150 కి తగ్గకుండా లేబర్ వచ్చే విధంగా చూడాలని, మేట్ రాజు,పంచాయతీ కార్యదర్శి రేఖ తో అన్నారు.ప్రస్తుత ఈ సీజన్ లో మండలంలో రోజు 2000 పైగా కూలీలు వస్తున్నారని తెలిపారు.అన్ని గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్, పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు.

## జమ్మికుంట కొత్త మార్కెట్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పర్యటన అధికారులపై మండిపాటు



జమ్మికుంట పత్తి మార్కెట్లోని మార్క్ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. మార్కెట్ యార్డులో వేలాది మక్కల బస్తాలు పేరుకుపోవడం, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్కా రైతులు తమ పంటను అమ్ముకోలేక రోజుల తరబడి మార్కెట్లోనే పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లో సుమారు 40 వేల మక్కల బస్తాలు పేరుకుపోయి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు రోజుల్లో ఈ మక్కల బస్తాలను తరలించకపోతే మార్కెట్ యార్డులోనే రైతులతో కలిసి పడుకుంటా? రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను" అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. రైతుల నుంచి మక్కలను తరలించేందుకు కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు రావడం దురదృష్టకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హమాలీల కొరతతో లోడింగ్, అన్లోడింగ్ పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని మార్కెట్ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు.తరువాత, మార్కెట్ పాలక వర్గం, ఆర్డీఓ, మార్క్ఫెడ్ డీఎం అధికారులు, సిబ్బంది మరియు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలపై సమీక్షించారు. కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. మక్కల తరలింపులో జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎమ్మెల్యే, రైతు కష్టానికి సరైన గౌరవం దక్కేలా పోరాడుతానని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో రూ.15 లక్షల బ్యాగ్ చోరీ ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్ పంజాగుట్టలో 15 లక్షల రూపాయలు ఉన్న బ్యాగ్ చోరీకి గురవడం కలకలం రేపింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కలెక్షన్ ఏజెంట్ నుంచి ముగ్గురు వ్యక్తులు రూ. 15 లక్షల బ్యాగ్‌ను చాకచక్యంగా కొట్టేశారు. కలెక్షన్ ఏజెంట్‌గా పని చేస్తున్న బాధితుడు డబ్బులు కలెక్ట్ చేసి..వాటిని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని పంజాగుట్ట వెళ్లాడు. స్టాంప్స్ కొనేందుకు గణేష్ స్టాంప్స్ అండ్ కో షాపు వద్ద ఆగి తన బ్యాగ్‌ను కుర్చీపై ఉంచాడు. కాసేపటికే బ్యాగ్ మాయమైందని గుర్తించి షాక్‌కు గురయ్యాడు.వెంటనే ఈ విషయంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.ఘటనా స్థలంలో సీసీటీవీ ఫుటేజ్‌లు ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులు ఓల్డ్ సిటీకి చెందినవారని గుర్తించారు. ముగ్గురిలో ఒకడు బాధితుడికి తెలిసిన స్నేహితుడని పోలీసులు తెలిపారు. నిందితులు ప్లాన్ ప్రకారమే బాధితుడి కదలికలను గమనించి, అతడు బ్యాగ్‌ను కుర్చీపై ఉంచగానే అవకాశం చూసి చోరీ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ముగ్గురు నిందితులను పంజాగుట్ట పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఆక్వా రైతుల కష్టం మొత్తం ఇప్పుడు 'టీడీపీ దోపిడీ' పాలు

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. చంద్రబాబుకు రైతులన్నా, వ్యవసాయమన్నా మొదటి నుంచి నిర్లక్ష్యమే. ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఆక్వా రైతులు రోడ్డున పడుతున్నారని వైకాపా నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. కాకాణి బుధవారం నాడు మీడియాతో మాట్లాడారు.

హఠాత్తుగా ఆక్వా ఫీడ్ ధరలు పెంచడం రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. టన్నుకు రూ. 8 వేల నుంచి రూ. 10 వేల వరకు ఫీడ్ ధర పెంచడం దారుణం. కేజీ ఆక్వా ఫీడ్పై ఏకంగా రూ. 8 నుంచి రూ. 10 వరకు భారం పడింది. ప్రభుత్వం, ఫీడ్ కంపెనీలు కుమ్మక్కై ఈ ధరల పెంపు నిర్ణయానికి వచ్చాయి. ఆక్వా ఫీడ్ తయారీదారులు అందరూ టీడీపీ నేతలు, ఆ పార్టీ సానుభూతిపరులే. ఫీడ్ కంపెనీల యజమానులతో కలిసి చంద్రబాబు ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తోందని అన్నారు.

ఎన్నడూ లేని విధంగా ఆక్వా రైతులను విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. ఒకవైపు ఫీడ్ ధరలు పెరుగుతుంటే.. మరోవైపు రొయ్యల ధరలు పడిపోతున్నాయి. ఏప్రిల్లో రూ. 270 ఉన్న వంద కౌంట్ రొయ్యల ధర మే నాటికి రూ. 255కు పడిపోయింది. కేవలం ఒక్క నెలలోనే రొయ్యల ధర రూ. 15 మేర తగ్గడం ఆక్వా రైతుకు తీరని నష్టం. "ముడుపులు మాకివ్వండి.. ధరలు పెంచుకోండి" అన్నట్టుగా ప్రభుత్వ తీరు ఉంది. ఫీడ్ కంపెనీల నుంచి వచ్చే ఆదాయాన్ని టీడీపీ నేతలు పంచుకుంటున్నారని కాకాణి ఆరోపణ. ప్రభుత్వం ఉందన్న భయం లేకుండా ఫీడ్ కంపెనీలు ధరలు పెంచుతున్నాయి. ఫిబ్రవరిలో కేజీకి రూ. 4 పెంచారు.. ఇప్పుడు మళ్ళీ రూ. 10 వరకు పెంచారు. మూడు నెలలు తిరగకుండానే రెండుసార్లు ధరలు పెంచడం ఏ రకమైన పాలన? ముడిసరుకులపై దిగుమతి సుంకాలు తగ్గినా.. ఆ ప్రయోజనం రైతుకు దక్కడం లేదని అన్నారు.

సుంకాలు తగ్గించినప్పుడు ధరలు తగ్గించని కంపెనీలు.. ఇప్పుడు భారీగా పెంచుతున్నాయి. ముడిసరుకుల ధరలు పెరగకపోయినా ఫీడ్ రేట్లు పెంచడం వెనుక భారీ కుట్ర ఉంది. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదు.. ప్రభుత్వం పక్కాగా చేస్తున్న దోపిడీ. టీడీపీ కేంద్ర కార్యాలయానికి ఆక్వా ముడుపులు వెళ్తున్నాయని కాకాణి విమర్శించారు. – ఆక్వా రైతుల కష్టం మొత్తం ఇప్పుడు 'టీడీపీ దోపిడీ' పాలవుతోంది. దళారులు, ట్రేడర్ల కంటే టీడీపీ నేతలే రైతులను ఎక్కువగా దోచుకుంటున్నారు. వనామీ ఫీడ్ రూ. 12 వేలు, టైగర్ ఫీడ్ రూ. 14 వేలు పెంచుతామని కంపెనీల లేఖ. – స్టేక్ హోల్డర్లతో మీటింగ్ పెట్టకుండానే ధరల పెంపుపై ఇన్ వాయిస్లు విడుదల. – ఏకపక్షంగా ధరలు పెంచే అధికారం ఫీడ్ కంపెనీలకు ఎవరిచ్చారు? ధరల పెంపుపై రైతులు నిరసిస్తుంటే ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటు. ఆక్వా రైతుల నిరసన సెగ త్వరలోనే కూటమి ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు.

## రొయ్యల ఫీడ్ ధరల పెంపు నిలిపివేత..

**మంత్రి అచ్చెన్నాయుడు జోక్యంతో కీలక నిర్ణయం**


**– రైతుల కష్టాలపై వ్యాపారం చేయొద్దు :**

**ఫీడ్ కంపెనీలకు మంత్రి గట్టి హెచ్చరిక**

**– ఏకపక్ష ధరల పెంపు అంగీకరించం – రైతుల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం :**

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి, మే 13: ఆక్వా రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ నిర్ణయాన్నీ కూటమి ప్రభుత్వం సహించదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రొయ్యల ఫీడ్ ధరలను ఒక్కసారిగా పెంచడం వల్ల రాష్ట్రంలోని వేలాది ఆక్వా రైతులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాలు, అధికారులతో బుధవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదన్నారు. ప్రస్తుతం ఆక్వా రంగం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటోందని, ఇలాంటి సమయంలో రైతులపై అదనపు భారం మోపే చర్యలు తీసుకుంటే ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలు కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మంత్రి ఆదేశాల నేపథ్యంలో ష్రిమ్ప్ ఫీడ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందిస్తూ, పెంచిన ఫీడ్ ధరల అమలును తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ముడి పదార్థాల ధరలు నిరంతరం పెరుగుతున్న కారణంగా ఫీడ్ ధరల సవరణపై ఆలోచించాల్సి వచ్చిందని



అసోసియేషన్ పేర్కొన్నప్పటికీ, మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు, మార్గదర్శకాలను గౌరవిస్తూ ధరల పెంపును వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. రైతులు, ఫీడ్ తయారీ సంస్థలు, అధికారులు పాల్గొనే ఉమ్మడి సమావేశం ఈ నెల 15న నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అందరి అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని రైతులకు నష్టం కలగకుండా, పరిశ్రమ కూడా కొనసాగగలిగే విధంగా పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆక్వా రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఏపీఎస్ఏడియే కో-వైస్ చైర్మన్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మత్స్యశాఖ కమిషనర్‌తో పాటు ఎస్ఐఎఫ్టి, సిఐబీఏ, సిఐఎఫ్ఏ, సిఐఎఫ్టి, మత్స్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు, రొయ్యల రైతులు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా వైసిపి నాయకులు



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని విద్యా నగర్ నూతనంగా వెలిసిన శ్రీ మహాగణపతి సహిత శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కళ్యాణ రామస్వామి ధ్వజ,శిఖర కలశ నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే డా.దాసరి సుధ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది× ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలి రెడ్డి,పార్టీ నగర విభాగం అధ్యక్షుడు బంగారు శ్రీను,బూత్ కన్వీనర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యద్దా రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి మాజీ కౌన్సిలర్ సత్యం,ఇతరులు పాల్గొన్నారు

## మహానాడు సన్నాహక సమావేశంలో పాల్గొన్న వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

. – మహానాడు సన్నాహకాల్లో పల్లా శ్రీనివాసరావు & మంత్రుల బృందం..

– కిసాన్ సెజ్‌లో మహానాడు సందడి..మంత్రులు, ఎమ్మెల్యేలతో భారీ సమీక్ష..

నెల్లూరు , కిసాన్ సెజ్ లో ఈనెల 27,28,29 తేదీలలో జరిగే మహానాడు సన్నాహకాల్లో భాగంగా,రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరియు మంత్రుల బృందం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్,అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత,అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర,బీసీ జనార్దన్ రెడ్డిలతో పాటు పలువురు కేబినెట్ సహచరులు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీల తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి గారు పాల్గొన్నారు.. ఈ భేటీలో, మహానాడు విజయవంతం కోసం పక్కా వ్యూహరచన చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన అగ్రనేతలు, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.



## మహిళా కానిస్టేబుల్ ను ప్రేమపేరుతో మోసం చేసిన ఎస్సై పోలీస్ స్టేషన్ లో కేసు...

### ఎస్సైని సస్పెండ్ చేసిన అధికారులు

హైదరాబాద్ ప్రేమ పేరుతో మహిళా కానిస్టుబుల్ ను వంచించిన ఎస్సైని అధికారులు సస్పెండ్ చేసారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న 2018 బ్యాచ్ కి చెందిన ఎస్సీ సురేష్ కుమార్ కు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తున్న లేడీ కానిస్టేబుల్ తో పరిచయం ఏర్పడింది. తరువాత ఇద్దరిమధ్య ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో యువతి సురేష్ కు మరింత దగ్గరైంది. కొన్నాళ్ల తర్వాత పెళ్లి విషయంపై ఒత్తిడి చేసింది. అయితే ఏవో సాకులు చెప్పి సురేష్ తప్పించుకునే ప్రయత్నం చేసాడు. ఈమధ్య పెళ్లి విషయంలో ఇద్దరిమధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఎస్సై సురేష్ తనను మోసం చేయడానికి యత్నిస్తున్నట్లు అనుమానించిన మహిళా కానిస్టేబుల్ గట్టిగా నిలదీసింది. దీంతో ఆమెపై ఎదురుతిరిగిన సురేష్, పెళ్లి చేసుకోవడం కుదరదని తేల్చి చెప్పాడు. యువతి అతనిపై కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సురేష్ ను విచారించడానికి ప్రయత్నించారు. అయితే అతను ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి పడిపోవడంతో.. బాధిత యువతి ఇచ్చిన ఆధారాలతో అధికారులు అతన్ని సస్పెండ్ చేసారు.

## లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వాలనేది నా ఆలోచన సీఎం చంద్రబాబు



అమరావతి నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం శంకుస్థాపన చేసారు.

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది. ఎంట్రప్రెన్యూర్ గా మారితేనే దేశానికి, రాష్ట్రానికి సంపద సృష్టికి అవకాశం ఉంటుంది. అమరావతి అభివృద్ధి కావాలంటే చాలా మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు.

హైదరాబాద్ లో గతంలో చాలా తక్కువ ఆస్పత్రులు హోటళ్లు మాత్రమే ఉండేవి, కన్వెన్షన్ సెంటర్లు కూడా ఉండేవి కావు. ఇప్పుడు దేశానికే మెడికల్ హబ్ గా హైదరాబాద్ తయారైంది. దీనికి కిమ్స్ లాంటి సంస్థలే కారణం. అమరావతి రాజధానిలో ఇదో వినూత్న ప్రయోగం విద్య, వైద్యంలో తిరుగు స్థాయిలో ఉండేలా 23 ఎకరాల్లో కాలేజీ, 2 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటవుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది టెక్నీషియన్ల చాలా అవసరం ఉంది. డాక్టర్ కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. 23 నెలల కంటే ముందు రాష్ట్రంలో అరాచకం, విధ్వంసం జరిగింది. అలాంటి పాలన నా జీవితంలో చూడలేదు. లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వాలనేది నా ఆలోచన. నేను పిల్లల భవిష్యత్ చూస్తాను. 2027 ఇదే రోజుకు ఆసుపత్రి, యూనివర్సిటీ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నాను. ఇటీవలే గూగుల్ కు ఫౌండేషన్ వేశాం.2028 ఆగస్టు కంటే ముందే నిర్మాణం పూర్తి చేసి ఆపరేషన్ ప్రారంభించాలని సూచించాను. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ కూడా శంకుస్థాపన చేశాం. 2028 డిసెంబర్ కు ఫేజ్ 1 పూర్తి చేయాలని ఆదేశాలిచ్చానని అన్నారు.

శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్సవాలు, కార్యకలాపాలు కూడా ప్రారంభం కావాలని కోరుతున్నాను. అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్ లో ఇచ్చే బాధ్యత మాది. నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలది. మెడికల్,హెల్త్ లో చాలా అవకాశాలు ఉన్నాయి. 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం అవుతోంది. 250 మెడికల్ సీట్లు, 1000 నాన్ మెడికల్ సీట్లు, మరో 1000 మంది ట్రైనీలు తయారు కావాలి. డెంటల్,ఫిజియో థెరపీ వంటి సుమారు 5000 మందిని నియమించుకునే అవకాశం ఉందని అన్నారు. .

## జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్



పాడేరు: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సమీపం తుమ్మరమెట్టలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు కిడారి శ్రావణ్ కుమార్, శ్రీప్రియలను ఆశీర్వదించారు. పెళ్లి వేడుకకు హాజరయ్యేందుకు లగిశపల్లికి చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. లోకేష్‌ను కలిసేందుకు స్థానిక గిరిజన ప్రజానీకం పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం వారితో ఫోటోలు దిగారు. మార్గమధ్యలో వర్తనాపల్లి, నక్కలపుట్టు జంక్షన్లలోనూ తనకోసం నిరీక్షిస్తున్న ప్రజలకు అభివాదం చేసి, వారి నుంచి వినతులు తీసుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటును అందించాలి.

## నాణ్యమైన విద్య ప్రమాణాలకు చిరునామాగా ప్రభుత్వ పాఠశాలలు

## జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 13 2026 ములుగు** కలెక్టరేట్ ములుగు99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యా కార్యక్రమాల పై విద్యాశాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఒక్క రోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర గేయాలపన తో ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని, విద్య ప్రమాణాలు పెంపొందించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ పాఠశాలలో 100 శాతం విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని తెలిపారు.



సమాజ నిర్మాణం లో బలమైన పునాది వేయడానికి పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బోధన, మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, విద్యార్థుల సంక్షేమం, సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి పలు చారిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, ప్రభుత్వ విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరుగుతుందన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, బడిబాట కార్యక్రమం, డిజిటల్ మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అభ్యాస కార్యక్రమాలు, ప్రత్యేక యంగ్ ఇండియా ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ ఎక్సెలెన్స్ పాఠశాలలు, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకం, ప్రీ ప్రైమరీ విద్యా విస్తరణ, బాలికల విద్యను బలోపేతం చేయడానికి కేజీబీవీ పాఠశాలలు, పాఠశాలల నిర్వహణలో పారదర్శకత బాధ్యత వ్యవస్థ నిర్మించడానికి ఎఫ్ ఆర్ ఎస్ సిస్టం వంటి పలు అభ్యర్థి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగంగా లైబ్రరీల ఏర్పాటుపై దృష్టి సారించాలని దీనిద్వారా స్థానిక ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరతాయని సూచించారు.

గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న పనులపై పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ దృష్టి సారించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వేలు, నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకుంటూ పనులను వేగవంతం చేయాలన్నారు.

ఈ సందర్భంగా మునిసిపల్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. స్థానిక కౌన్సిలర్లు ప్రభుత్వ పాఠశాలలను తరచు పర్యవేక్షిస్తూ పాఠశాలల నిర్వహణ ఉపాధ్యాయుల బోధన పద్ధతులపై దృష్టి పెట్టాలని, విద్యార్థి సంఖ్య పెంపొందించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల క్రమశిక్షణతో ములుగు జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో
రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించిందన్నారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ మధ్యాహ్నం భోజనం కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ ఆసియా షాహీన్, జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్క తొవ్వ పట్టిన గ్యాస్

## ఎక్కువ ధరలకు విక్రయాలు

## గ్యాస్ బుక్ అయిన ఇవ్వలేని పరిస్థితి



**ములుగు జిల్లా ప్రజా ఫలం ప్రతినిధి మే 13 2026 ములుగు జిల్లా** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ గోదాం వద్ద గంటలు తరబడి నిలబడిన గ్యాస్ అందని పరిస్థితి
బయట మార్కెట్లో హోటల్స్ కు బ్లాక్ మార్కెట్లో 1600 విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతుంది ఈ తంతు జి సి సి అధికారుల అండ దండతో గ్యాస్ గోదాం ఇంచార్జ్తో కలిసి పని చేస్తున్నట్లు ట్రాలీ ఆటో డ్రైవర్లతో కుమ్మక్కై తంతు జరుగుతున్నట్లు సమాచారం
జిల్లా కలెక్టర్ మార్కెట్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన గ్యాస్ గోదాం ఇంచార్జ్ దానిని ఇష్టంను సారంగ వ్యవహరిస్తున్నట్లు సమాచారం ఇప్పటికైనా అధికారులు పట్టించుకోకపోతే గ్యాస్ వినియోగదారులకు తప్పని తిప్పలు

# కిశోర బాలికలను చైతన్య పరచడానికే

## కిషోరి వికాసం కార్యక్రమం

తుగ్గలి: : రాష్ట్రంలోని గల కిశోర బాలికలందరినీ చైతన్య పరచడానికే రాష్ట్ర ప్రభుత్వం మే 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు కిషోరి వికాసం 2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల తెలియజేశారు. బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని అంగన్వాడీ సెంటర్ 2 నందు కిషోరి వికాసం కార్యక్రమంపై వేసవి సెలవులలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికలకు జీవన నైపుణ్యాల గురించి,విద్య యొక్క ప్రాధాన్యతపై వారు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికల యొక్క స్వీయ సంరక్షణ గురించి వారు అవగాహన కల్పించారు.ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండడం,మంచి నిర్ణయాలను తీసుకోవడం, ఇతరులతో స్నేహపూర్వకంగా మేలగడం, తమ సమస్యలను పరిష్కరించే విధంగా ఆలోచించడం వంటి వాటిపై వారు అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రస్తుత సమాజంలో నిర్వహిస్తున్న బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టే విధంగా ప్రజలు కృషి చేయాలని వారు తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి విషయాలపై బాలికలకు అవగాహన కల్పించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి,రంజాని,జయలక్ష్మీ,కాంతమ్మ, డిసిపియు సిబ్బంది,కిశోర బాలికలు,బాలికల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానమే పెనుభూతంగా ఓ భర్త భార్యపై హత్యా ప్రయత్నం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** చౌటకూర్ మండలం గంగోజిపేట, గ్రామంలో అమానుష ఘటన వెలుగు చూసింది, అనుమానం పెనుభూతంగా మారింది, భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధలతో, భార్యపై కోపాన్ని పెంచుకున్న భర్త, విచక్షణారహితంగా తన భార్యపై గొడ్డలితో దాడి చేసిన ఘటన, గ్రామాన్ని ఉలిక్కిపడేలా చేసింది, కట్టుకున్న భర్త సర్వస్వం అని పుట్టింటి నుంచి మెట్టింటికి వచ్చిన, ఆ ఇల్లాలుపై కరకశంగా ప్రవర్తించాడు ఓ కసాయి భర్త, మూడుముళ్ల బంధం ఏడడుగుల అనుబంధాన్ని, మర్చిపోయి మృగముల ప్రవర్తించాడు,తాళికట్టిన భర్తే యముడిల మారతాడని, అమాయకురాలు ఊహించలేకపోయింది, పెళ్లి అయిన 20 ఏళ్ల తర్వాత భార్యపై అనుమానాన్ని పెంచుకున్నడు, ఆ అనుమానమే అతన్ని దహించి వేసింది, దీంతో ఇరువురు భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు నెలకొన్నాయి, ఈ క్రమంలోనే తరచూ ఇరువురు గొడవపడేవారు, ఈ నేపథ్యంలో అర్ధరాత్రి వేళ గాఢ నిద్రలో ఉన్న, భార్య వీరమనిని , భర్త కుమ్మరి దుర్గయ్య, భార్య కాళ్లపై గొడ్డలితో దాడి చేశాడు, ఒక్కసారిగా తన భర్త దాడి చేయడంతో, షాక్కు గురైన వీరమని, కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు మేల్కొని, ఘటన స్థలానికి చేరుకున్నారు, ఇది గమనించిన కుమ్మరి దుర్గయ్య,అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు, తీవ్ర గాయాలతో రక్తస్రావం అవుతున్న స్పృహ కోల్పోయి చలనం లేకుండా పడివున్న వీరమనిని, గమనించిన సానికులు, పోలీసులకు అలాగే వారి కుమారునికి సమాచారం అందించారు, అనంతరం వీరమనిని అంబులెన్స్ వాహనంలో హుటాహుటిన హైదరాబాదులోని అమీర్పేట లో ఉన్న, వెల్నెస్ హాస్పిటల్ కు మెరుగైన వైద్య చికిత్సల కోసం తరలించారు, ప్రస్తుతం తన తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆమె కుమారుడు తెలిపాడు, ఈ ఘటనపై జోగిపేట,సిఐ,అనిల్ కుమార్, ఘటనా స్థలానికి చేరుకొని, ఘటనా తీరును పరిశీలించారు, వీరమనిపై దాడికి ఉపయోగించిన మారణాయుధాలను, ఇంటి వెనుక ఉన్న పొదల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు, అనంతరం చుట్టుపక్కల వారితో మాట్లాడి వివరాలు ఆరా తీశారు, ఈ అమానుష సంఘటనపై బాధితురాలు కుమారుడు, పుల్కల్, పోలీస్ లను ఆశ్రయించి తన తండ్రి కుమ్మరి దుర్గయ్య, పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు, బాధితురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దుర్గయ్య ను రిమాండ్కుతరలించేందుకు చర్యలు చేపట్టారు.



# మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ , మే 13 ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఎమ్మెల్యే మాణిక్ రావు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రాన్ని బుధవారం సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే , చైర్మన్ మాట్లాడుతూ అధికారులు ధాన్యాన్ని తరలించకపోవడం తో గోడౌన్ లో ధాన్యం నిల్వ అలాగే ఉందని , అదనంగా ఒచ్చే ధాన్యంను రైతులు రోడ్డులపై పెట్టి పడిగాపులు కాస్తూ నష్ట పోతున్నారు అని, వాతావరణ మార్పులతో ధాన్యం పాడైపోయే పరిస్థితి ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గోడౌన్ లో 6,000 బస్తాల పైబడి ధాన్యం అలాగే ఉందని ,వెంటనే సరిపడా రవాణా సౌకర్యం కల్పించి,రైతులను ఆదుకోవాలన్నారు.రైతులు 20 నుంచి 30 రోజులపాటు మార్కెట్ యార్డుల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.నిబంధనల పేరుతో పరిమితంగా కొనుగోళ్లు జరపడం వల్ల దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసి, మళ్లీ అధికారులతో కుమ్మక్కై అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. రవాణా, హమాలీ తదితర ఖర్చుల పేరిట రైతులపై అదనపు భారం మోపుతున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని పేర్కొన్నారు

రైతు డిక్లరేషన్ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్యే గారితో పాటుగా జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, సర్పంచ్ మచ్చేందర్,మజి కేతకి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, మాజి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,జగదీష్ , తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డల వివాహానికి సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి చేయూత



**జహీరాబాద్,మే13 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లీ గ్రామంలో ఆడబిడ్డల వివాహానికి చేయూతనిస్తున్నామని సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం గ్రామంలోని బొడ్డు.విఠమ్మ-బాలరాజు కుమార్తె క్రిష్ణవేణి వివాహ ప్రధాన కార్యక్రమానికి హాజరై నూతన వధువు క్రిష్ణవేణి కీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈసందర్భంగా వధువు కుటుంబ సభ్యులు తమ కుమార్తె పెళ్లికి సహాయం అందించిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,వార్డు సభ్యులు బాల్ రాజు,నరేష్,సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి నర్సింహులు,సంజీవ్,మశ్చందర్,సిద్దారెడ్డి,పాండురంగా రెడ్డి,శ్రీనివాస్,అక్బర్,రాములు,బాబు,దావిడ్ తో పాటు గ్రామస్థులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ ని సన్మానించిన బేరీ రామచంద్ర యాదవ్



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) మే 13** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్ ను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బృందం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రఘునాథ్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావడం, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన సందర్భంగా ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. కొండాపూర్ లోని ఆయన కార్యాలయంలో శాలువాతో పూల బోకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు అందెల కుమార్ యాదవ్, సెక్రటరీ హరికృష్ణ చారి, శ్రీనివాస్ యాదవ్, శివ యాదవ్, రమేష్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు పాల్గొని రఘునాథ యాదవ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన యాదవుల అభివృద్ధికి పాటు పడాలని బేరి రామచంద్ర యాదవ్ కోరారు. మారు మూల గ్రామాల్లో ఉన్న యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలని, యాదవ కార్పొరేషన్ ద్వారా నిధులు వచ్చేలా చూడాలని, ఆ నిధుల ద్వారా యాదవుల సంక్షేమానికి పాటు పడాలన్నారు.

# తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా డా. చరణ్ కౌశిక్ యాదవ్ ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన డా. చరణ్ కౌశిక్ యాదవ్ ఈరోజు మాసబ్ ట్యాంక్, విజయ్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా డా. చరణ్ కౌశిక్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో పశుసంపద అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి, లైవ్ స్టాక్ రంగంలో నూతన సంస్కరణలకు తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు హరకర వేణుగోపాల్ రావ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, గుంజ రేణుక,గూడూరు శ్రీనివాస్, లోకేష్ యాదవ్, కిషోర్ రెడ్డి, పెరికే శామ్, రేఖ గౌడ్,కార్పొరేటర్ CN రెడ్డి,వైస్ చైర్మన్ నగేష్, నాగరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, హరివర్ధన్ రెడ్డి గారు ప్రభుత్వ అధికారులు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. చరణ్ కౌశిక్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు.



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** బుధవారంనాడు గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ ని కలిసి గోషామహల్ నియోజకవర్గం లోని సమస్యలు మరియు ప్రజపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను ఇవ్వగా సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు లెటర్ ఇవ్వమని తెలిపారు అని తెలిపిన బద్దం సతీష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ. గోషామహల్ నియోజకవర్గం.

## తమిళనాడులో జగన్ అంటే ఎవరికైనా తెలుసా

నంద్యాలలో మాజీ మంత్రి రోజా పై ఎం.పీ బైరెడ్డి శబరి మండిపడ్డారు. తమిళనాడు సీఎం విజయ్, జగన్ వలన గెలిచాడని రోజా ప్రచారం చేస్తుంది. రోజాకు బుద్ధి ఉంటే జగన్ గెలిపించాడని మాట్లాడదు..వైసీపీ నాయకులు జగన్ ఫోటో విజయికి ఇచ్చి జగన్ ఫోటో తో ప్రచారం చేసి గెలిచాడని ప్రచారం చేస్తుంటారు. తమిళనాడులో జగన్ అంటే ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ లో ముందుంటారు.అమరావతి అభివృద్ధి జరుగుతుంటే మావిగన్ అని చెప్పి డైవర్షన్ చేస్తున్నారు.. రోజా ప్రత్యక్షంగా ప్రచారం చేసి తమిళనాడు విజయ్ నీ కాదు అమెరికా ట్రంపును కూడా వైసీపీ పార్టీ గెలిపించింది అని ప్రచారం చేస్తుందని అన్నారు.

# సామాన్యులకు ఒక రకంగా మినిస్టర్ కొడుకుకు ఒక రకమైన న్యాయమా..

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

డీజీపీ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ మహిళా నాయకుల ప్రెస్ మీట్..

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ

బండి భగీరథ పైన నమోదైన పోక్సో కేసు అంశంపై డీజీపీను కలిశాశీ..

ఈ హైడ్రామాకు ఫుల్ స్టాప్ పెట్టమని కోరాశీ..

సామాన్యులకు ఒక రకంగా మినిస్టర్ కొడుకుకు ఒక రకమైన న్యాయమా..

ఇన్ని రోజులయినా అరెస్ట్ చెయ్యకపోవడం ఒక దుశ్చర్య..

పోక్సో కేసులో అరెస్ట్ అవ్వాల్సిన నిందితుడు తప్పించుకు తిరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుంది..

నిందితుడి పై స్టేషన్ బెయిల్ వచ్చే సెక్షన్లు పెట్టారు..

ప్రభుత్వం నుంచి పోలీసుశాఖకి ప్రెషర్ ఉందనీ అనుకుంటున్నాం..

దాదాపు ఆరు నెలలుగా ఇది జరుగుతున్నా ఎవరు పట్టించుకోలేదు..

రేవంత్ రెడ్డి వద్ద హోమ్ శాఖ ఉంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా, హోం మంత్రిగా విఫలమయ్యారు.

రాష్ట్రంలో ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం ఏం చేస్తుంది..

కాంగ్రెస్ మహిళా మంత్రులు ఏం చేస్తున్నారు??

కాంగ్రెస్ మహిళా మంత్రులకు ఇది సిగ్గు చేటు..

బండి సంజయ్ చేసిన తప్పుని ఒప్పుకుని తన కొడుకునీ సరెండర్ చేయాలి..

భగీరథను అరెస్ట్ చెయ్యాలని డీజీపీను కోరాశీ..

కాంగ్రెస్ పార్టీ బీజేపీని, బండి సంజయ్ ని సపోర్ట్ చేస్తుంది..



ఈ విషయంపై 4 పేజీల కంప్లైంట్ ఇచ్చాశీ..

బండి సంజయ్ ని కూడా నిందితుడిగా కంప్లైంట్లో చేర్చారు..

నిందితుడు పరారీలో ఉంటే అతని బంధువులను అదుపులోకి తీసుకోవాలి..

బండి సంజయ్ తన కొడుకుని తప్పించే ప్రయత్నం చేస్తున్నాడు..

తుల ఉమా కామెంట్స్..

తన కొడుకును కాపాడుకునేందుకు బండి సంజయ్ అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారు..

కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి..

బండి సంజయిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా..

బండి సంజయ్ కూడా నేరస్థుడే.. నిందితుడిని కాపాడడం కూడా నేరశీ..

గొంగిడి సునీత కామెంట్స్..

పోలీసులు నిందితుడి మేనమామకు నోటీసులు ఇచ్చారు..

ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలీసుల ఎదుట లొంగిపోవాలని నోటీసులో పేర్కొన్నారు..

నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల అంతు తెలుస్తామంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరిస్తున్నారు..

బిజెపి కార్యకర్తలను, నాయకులను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు..

ఈ విషయాన్ని కూడా డీజిపికి వివరించాం..

ఈ కేసులో బండి సంజయ్, సంగప్ప కూడా నిందితులే..

మైనర్ బాలికపై, ఆమె కుటుంబాన్ని బెదిరించే ప్రయత్నం చేశారు..

పేట్ బషీర్బాద్ పోలీసులు కూడా ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు..

సెక్షన్లను కూడా మార్చి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు..

ఈ విషయంపై బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుంది.

కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎవరూ మాట్లాడటం లేదు..

గతంలో ఓ సంఘటనపై మాట్లాడిన మంత్రి సీతక్క ఇప్పుడు నోరు మెదపడం లేదు..



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** నాంపల్లి గాంధీభవన్‌కు విచ్చేసిన మహిళ కమీషన్ సభ్యురాలు సదాలక్ష్మీ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ మల్లేష్ తదితరులు

# రేపటి నుంచి బడిబాట



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** రాష్ట్రవ్యాప్తం గా గురువారం (మే14) నుంచి జూన్ 19 వరకూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంనిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ ఏ రోజున ఎవరేం చేయాలనే మార్గదర్శకాలను విడుదల చేసింది,ఈ నెల 14న స్వయం సహాయక బృందాలతో పేరెం ట్స్, టీచర్స్ సమావేశం (పిటిఎం) నిర్వహించాలని, ఈ నెల 21న అంగన్వాడీ టీచర్లు, మదర్స్ కమిటీలతో, ఈ నెల 28న యువత, నా యకులతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు, బడిబాట కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని,అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదేళ్ల పైబడిన పిల్లలను గుర్తించి సమీప ప్రభు త్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేర్పించ డం, బడి ఈడు పిల్లలు, బాలలు, బాలకార్మికులు, బడి బయటి పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పిస్తారు, బడిబాటలో తల్లిదండ్రులు, స్వ చ్ఛంద సంస్థలను, భాగస్వామ్యం చేసి, పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు,ప్రాథమిక పా,ఠశాలలఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్ల తో మాట్లాడి, పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు,ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతు లు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన అందిస్తుండడంతో ప్రవేశాలు పెంచేలా పాఠశాల విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది.....

# దైవ స్వరూపిణి అనసూయ మాత..!

## – వైభవంగా దివ్య సంస్మరణ సభ
## – ఆలయ నమూనా ఆవిష్కరణ

**జహీరాబాద్, మే 13 ప్రజాబలం ప్రతినిధి:** ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి క్షేత్రంలో గత ఆరు దశాబ్దాలుగా భక్తులకు సేవలు అందిస్తూ, "మానవ సేవే మాధవ సేవ" అనే ధ్యేయంతో జీవితాన్ని త్యాగం చేసిన బర్దిపూర్ మాతృమూర్తి అనసూయ మాత దైవ స్వరూపిణి అని వివిధ ఆశ్రమాల మఠాధిపతులు, పీఠాధిపతులు కొనియాడారు. బుధవారం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో అనసూయ మాత దివ్య సంస్మరణ సభను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.



ఉదయం అనసూయ మాత ఆనంద నిలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా రుద్రాభిషేకం, మంగళ హారతి ఘనంగా చేశారు. అనంతరం ఆలయం వద్ద పాదుకలను ప్రతిష్ఠించి మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాన్ని కల్పించారు. అమ్మవారి దివ్య సభ ధర్మసభలో వివిధ ప్రాంతాల పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, సంగ్రామ్ మహారాజ్, వీరేశ్వర శివాచార్య, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజువల్ రెడ్డి అమ్మవారిని తదితరులు పాల్గొన్నారు.సభలో వక్తలు మాట్లాడుతూ... అనసూయ మాత తన జీవితమంతా పేదలకు విద్యాదానం, వృద్ధాశ్రమం, ఉచిత వైద్య సేవ, ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా స్థలం, నిత్యం అన్నదానం, భక్తులకు సేవ, ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఒక తల్లిలా అందరికీ అండగా నిలిచారని తెలిపారు. భక్తులను ధర్మం వైపు నడిపిస్తూ సంప్రదాయాల నిలుపుదలకు అమ్మవారు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. అమ్మవారి ఆశయాలను కొనసాగిస్తూ భక్తులకు మరింత సేవలందిస్తామని ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బర్దిపూర్ దత్తగిరి ఉత్సవ కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.





# వేసవి సెలవులలో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు.

## -విద్యా ప్రణాళిక షెడ్యూల్ ను వాయిదా వేయండి
## .-యుటిఎఫ్ కడప జిల్లా శాఖ

బద్వేలు విద్యా ప్రణాళిక రూపకల్పన పేరుతో, ఫెయిల్ అయిన పదవ తరగతి విద్యార్థులకు రెమిడీయల్ తరగతుల పేరుతో వేసవి సెలవులలో ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు విమర్శించారు. మంగళవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులు మొదలైనప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సెలవులను హరిస్తూ ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలని ఆదేశాలిచ్చారని, మరోవైపు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల, ఆవాస ప్రాంతం, క్లస్టర్, మండల స్థాయి విద్యా ప్రణాళికలను వెంటనే రూపొందించాలని షెడ్యూల్ జారీ చేశారన్నారు. మే 11వ తేదీ పాఠశాల స్థాయి ఆవాస ప్రాంత ప్రణాళికలు రూపొందించాలని, 12వ తేదీ గ్రామసభలు నిర్వహించాలని, 13వ తేది గ్రామపంచాయతీ పరిధిలో ప్రణాళికలు ఆమోదింప చేసుకోవాలని,14వ తేది క్లస్టర్ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, 15 వ తేదీ మండల స్థాయిలో విద్యా ప్రణాళికలు రూపొందించాలని, 16వ తేదీ మండల స్థాయిలో రూపొందించిన ప్రణాళికలో జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారని వారు పేర్కొన్నారు. విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్మెంట్ అని, అయితే కొంతకాలంగా విద్యాశాఖ అధికారులు విద్యాశాఖను వెకేషన్ డిపార్ట్మెంట్ అనే విషయాన్ని మరిచినట్టు ఉన్నారని వారు విమర్శించారు. గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ మాసంలోనే రూపొందించాల్సిన విద్యా ప్రణాళికలను, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు వేసవి సెలవులలో రూపొందించాలనడం పనిగట్టుకొని ఉపాధ్యాయులను వేధించడమేనని వారు ఆరోపించారు. వేసవి సెలవులలో ఉపాధ్యాయులు సొంత గ్రామాలకు వెళ్లడం, వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు వెళ్లడం, సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు పెట్టుకోవడం సహజమన్నారు. అలాంటి సందర్భంలో అకస్మాత్తుగా విద్యా ప్రణాళికలను రూపొందించే షెడ్యూల్ ను విడుదల చేసి అమలు చేయాలనడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ జారీచేసిన ఈ షెడ్యూల్ ను తక్షణమే ఉపసంహరించుకొని జూన్ మాసంలో నిర్వహించే విధంగా షెడ్యూల్ రూపొందించాలని వారు కోరారు. విద్యాశాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకుండా అప్పటికప్పుడు రూపొందించి ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం వల్ల సత్ఫలితాలు రావనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాలలో ఇలాంటి ప్రణాళికలపై చర్చించి షెడ్యూల్ ను ప్రకటించి అమలు చేయడం వల్ల విద్యాశాఖలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు నిర్వహించే కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ, అడ్మిషన్ల ప్రక్రియను చేపడుతున్నారని వారు తెలిపారు ఉపాధ్యాయులను ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురి చేసే కార్యాచరణను విద్యాశాఖ అధికారులు విడనాడాలని వారు కోరారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని, ప్రభుత్వం ప్రకటించిన విద్యా ప్రణాళిక షెడ్యూల్ ను బహిష్కరిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.గోపీనాథ్, జె.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, జి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**కామారెడ్డి జిల్లా బుధవారం సదాశివనగర్ మండలం ఉత్తనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి పరిశీలించారు.



అనంతరం మాట్లాడుతూ, రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియను ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాలని తెలిపారు. కేంద్రంలో తాగునీరు, నీడ, ఒ౹ఎ౹ పాకెట్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు అనంతరం లిఫ్టింగ్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అలాగే ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి డీఎం మార్క్‌ఫెడ్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తూ, రవాణా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 5 వేల క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించడం జరిగిందని, మిగిలిన స్టాక్‌ను వచ్చే 10 రోజుల్లో పూర్తి స్థాయిలో తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరం మొక్కజొన్న తూర్పార పట్టే విధానాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు, తూర్పార పట్టడం మరియు రవాణా ప్రక్రియలు సమన్వయంతో కొనసాగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సహకార అధికారి రామ్మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు

## రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు
## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**మే 13, 2026– నిర్మల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావార్ పూర్ టోల్ ప్లాజా, లోకేశ్వరం మండలంలోని పలు రైస్ మిల్లులను ఆయన స్వయంగా సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు చేరుకున్న లారీలను 24 గంటల్లోపు తప్పనిసరిగా అన్‌లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు అనుమతించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హమాలీల కొరత ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ధాన్యం దిగుమతిలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే పీపీసీలు, రవాణా విభాగం, రైస్ మిల్లుల మధ్య సమన్వయం కొనసాగించాలని ఆదేశించారు.

రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడింగ్ చేసి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.



ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సివిల్ సప్లై అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సూర్యరావ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్



హైదరాబాద్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బిఎన్ ఎస్ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఐ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఐ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు.

# వైఎస్ఆర్సీపీ కార్యకర్త వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త గిరిపోగుల ట్రాక్టర్ రంగన్న కుమారుడు విక్రమ్ వివాహ వేడుకలకు పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి బుధవారం రోజున పెండేకల్లు గ్రామానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేకు ట్రాక్టర్ రంగన్న కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి, బసిరెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి,గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి,శభాష్ పురం రాఘవరెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com